# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

ఆదివారం, 1 డిసెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## పత్తి చేనులో మళ్లీ పులి గాడ్రింపు

పత్తి ఏరుతున్న రైతుపై పంజా.. తీవ్రగాయాలు

ఆసిఫాబాద్ జిల్లాలో బెంబేలెత్తిస్తున్న వ్యాఘ్రం

డ్రోన్ల సాయంతో ముమ్మర గాలింపు

అధికారుల సూచనలు పాటించండి: కొండా సురేఖ



**సిర్పూరు(టి)/కాగజ్‌నగర్/ హైదరాబాద్, నవంబరు 30:** మనిషి రక్తం రుచి మరిగిన పెద్ద పులి.. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాసులను



# లక్ష కోట్లిస్తా.. రాత మారుస్తా

## గడీల పాలనను కుప్పకూల్చిన ప్రజలు

## ప్రజాపాలనకు పట్టంకట్టిన రోజు ఇది..

### 3 లక్షల 13 వేల కుటుంబాలకు రూ.2,747 కోట్లు..

### నాలుగో విడుత రుణమాఫీ.. ప్రతిపక్షాల కుతంత్రాలు సాగనివ్వ..

### మాయగాళ్ల మాటలు విని పరిశ్రమలను అడ్డుకోవద్దు

### పరిశ్రమలు పెట్టాలంటే భూసేకరణ జరగాలా.. వద్దా?

*29 రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, ప్రధాని మోదీకి సవాల్ విసురుతున్నా. ఇప్పటివరకు ఇంత మొత్తంలో, తక్కువ సమయంలో రుణమాఫీ ఎవరైనా చేశారా? సవాల్ విసురుతున్నా.. మోదీ, కేసీఆర్ ఎవరు వచ్చినా, ఇద్దరూ కలిసి వచ్చినా చర్చకు సిద్ధం. సీఎం రేవంత్‌రెడ్డి*

**సీమాంధ్ర సీఎంలు అన్యాయం చేసింద్రన్నవ్..**
**పాలమూరుకు నువ్వెట్ల అన్యాయం చేశావ్ కేసీఆర్!**
**పాలమూరు కరువు పారద్రోలేలా అభివృద్ధి చేస్తా**
**భూసేకరణలో ఎకరాకు రూ.10 లక్షలు కాదు.. రూ.20 లక్షలు ఇస్తా**
రైతు పండుగ ముగింపు వేడుకల్లో రేవంత్‌రెడ్డి

**మహబూబ్‌నగర్, నవంబర్ 30:** పాలమూరు జిల్లాకు సంవత్సరానికి రూ.20వేల కోట్లు ఇచ్చేందుకు మంత్రిమండలిని అడుగుతున్నానని.. ఇలా ఐదేండ్లలో లక్ష కోట్లు ఖర్చు చేస్తే జిల్లా అంతా పంటలు పండుతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. పాలమూరు తలరాత మారుస్తానని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణా నది పారుతున్నా ప్రజల కష్టాలు తీరలేదని.. 70 యేండ్లు కన్నీళ్లతో బతికామని అన్నారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.1 లక్ష 2 వేల కోట్లు తీసుకుపోయినా, కట్టింది కుప్పకూలిందని చెప్పారు. నెహ్రూ కట్టిన నాగార్జున సాగర్, శ్రీశైలం, జూరాల, శ్రీరాంసాగర్, శ్రీపాద ఎల్లం సాగర్ ప్రాజెక్టులు ఎన్ని వరదలు వచ్చినా వ్యవసాయానికి, తాగునీరుకు చెక్కుచెదర కుండా నీరు అందిస్తున్నాయని తెలిపారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో మూడు రోజులుగా నిర్వహించిన రైతు పండుగ ముగింపు వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. రైతు పండుగ వేడుకల్లో ఏర్పాటు చేసిన 155 ప్రత్యేక స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం – 2వ పేజీలో



## సీనియర్ అధికారి బుర్రా వెంకటేశంకు
# టీజీపీఎస్సీ చైర్మన్ పదవి

స్పెషల్ చీఫ్ సెక్రటరీ హోదాలో పదవీ విరమణ

2 లేదా 3న టీజీపీఎస్సీ బాధ్యతల స్వీకరణ

2030 వరకు పదవిలో కొనసాగనున్న బుర్రా

**హైదరాబాద్, నవంబర్ 30:** టీజీపీఎస్సీ ప్రక్షాళనపై రేవంత్‌రెడ్డి సర్కార్ దృష్టిసారిం చింది. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశంను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన స్పెషల్ చీఫ్ సెక్రటరీ హోదాలో స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. ఆయనకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ హోదా కల్పిస్తూ సీఎస్ శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీచేశారు. స్వచ్ఛంద పదవీ విరమణ తర్వాత ఆయన డిసెంబర్ 2 లేదా 3న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత చైర్మన్ మహేందర్‌రెడ్డి పదవీకాలం డిసెంబర్ 2న ముగియనుంది. దీంతో కొత్త చైర్మన్ నియామకం కోసం నోటిఫికేషన్‌ను జారీచేసి నవంబర్ 20 వరకు దరఖాస్తులను స్వీకరించింది. విశ్రాంత ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీల ప్రొఫెసర్ల నుంచి దాదాపు 45 దరఖాస్తులు వచ్చాయి. వీరిలో బుర్రా వెంకటేశం పేరును సిఫార్సు చేస్తూ ప్రభుత్వం గవర్నర్‌కు ఫైల్‌ను పంపింది. దీనికి గవర్నర్ ఆమోద ముద్ర – మిగతా 2వ పేజీలో

# నేడు బీజేపీ ఛార్జిషీట్

- రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై..
- వైఫల్యాలపై 6న సరూర్‌నగర్‌లో బహిరంగ సభ
- గల్లీ నుంచి ఢిల్లీ దాకా కొత్త వారికి అవకాశం
- తెలంగాణలో బీజేపీకి ఉజ్వల భవిష్యత్తు
- సంస్థాగత వర్క్ షాప్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 30:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనపై ఛార్జ్‌షీట్ రూపకల్పన చేసి ఆదివారం ప్రజల ముందు పెడుతున్నామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జీ కిషన్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గాలు, జిల్లాల వారీగా ప్రభుత్వం తీరును ఎండగడతామని చెప్పారు. ఇందుకు పార్టీ కార్యకర్తలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బీజేపీ సంస్థాగత ఎన్నికల వర్క్‌షాప్‌లో ఆయన ప్రసంగించారు. కేసీఆర్ ప్రభుత్వ పాలననే కాంగ్రెస్ సర్కారులోనూ చూస్తున్నా మన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై డిసెంబర్ 6న సరూర్‌నగర్ స్టేడియంలో బీజేపీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని, ఈ సభకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా లేదా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరుకానున్నారని అన్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం నాశనం అయ్యిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ బాటలోనే నడుస్తోందని ఆయన దుయ్యబట్టారు. గత పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

### తెలంగాణకు అండగా మోదీ

తెలంగాణ అభివృద్ధి కోసం మోదీ ప్రభు త్వం అండగా నిలబడుతోందని కిషన్‌రెడ్డి అన్నారు. జాతీయ రహదారులు, రైల్వేల అభివృద్ధి కోసం కేంద్రం అనేక సహకారాలు అంది స్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా జీపీలకు నిధులివ్వడం లేద ని, 15వ ఫైనాన్స్ నిధులతోనే జీపీలకు నిధులు అందుతున్నాయన్నారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని తెలిపా రు. రానున్న రోజుల్లో ప్రజలను సంఘటితం చేసి ఉద్యమబాట పట్టాలని, ఆ దిశగా పార్టీ కార్యక్రమాలు రూపకల్పన చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు ఒక్క కొత్త నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్‌లను ప్రాసెస్ చేసి తామే ఉద్యోగాలు ఇచ్చామని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ఏడాది గడిచినా రుణమాఫీ పూర్తిచేయలేదన్నారు. వృద్ధులు, వితంతువులకు రూ.4,000 పెన్షన్, ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని మండిపడ్డారు.

### బీజేపీ కుటుంబ పార్టీ కాదు

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల లాగా బీజేపీ కుటుంబం అధారంగా నడిచే పార్టీ కాదని ఆయన పేర్కొన్నారు. పోలింగ్ బూత్ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు కొత్త కమీటీలు రాబోతున్నాయని కిషన్‌రెడ్డి తెలిపారు. ఇకపై గల్లీ నుంచి ఢిల్లీ దాకా పార్టీలో కొత్త రక్తం నాయకత్వం వహించబోతోందని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ఎమ్మెల్యేలు, ఎంపీలతో ప్రధాని మోదీని కలిసినప్పుడు తెలంగాణలో బీజేపీకి మంచి భవిష్యత్తు ఉందని, ప్రజలు బీజేపీ వైపు – మిగతా 2వ పేజీలో



# బంగారుకొండ!

## ఏఈఈ నిఖేశ్‌కుమార్ అక్రమాస్తులు 170 కోట్లు

## ఏకకాలంలో 20 చోట్ల ఏసీబీ సోదాలు

## బంధువులు, స్నేహితుల ఇళ్లపైనా దాడులు

## కిలోల కొద్దీ బంగారం.. విలువైన ఆభరణాలు

## ఫామ్‌హౌస్‌లు, ఇళ్ల, ప్లాట్ల పత్రాలు గుర్తింపు

## నిందితుడిని అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు

## గత మేలో లంచం తీసుకుంటూ చిక్కిన ఏఈఈ

**హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 30 /రాజేంద్రనగర్:** గత మేలో లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఏఈఈ నిఖేశ్ కుమార్‌కు దాదాపు రూ.170 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి రాత్రి వరకు ఏకకాలంలో 20 చోట్ల జరిపిన దాడుల్లో భారీగా అక్రమాస్తులు, బంగారం, ఆభరణాలు, ప్లాట్లు, ఫామ్‌హౌస్‌లు ఉన్నట్టు తెలిసింది. మూడు విలువైన ఫామ్‌హౌస్‌లు, విల్లాలు, 5 ఇళ్ల స్థలాలు, 6.5 ఎకరాల వ్యవసాయ భూమి, ఆరు ప్లాట్స్, రెండుచోట్ల వాణిజ్య స్థలాలకు చెందిన ఆస్తి పత్రాలతోపాటు కిలోల కొద్దీ బంగారం, బంగారు – 2వ పేజీలో

వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం, 1 డిసెంబర్, 2024

# సీనియర్ అధికారి బుర్రా వెంకటేశంకు టీజీపీఎస్సీ చైర్మన్ పదవి

(మొదటి పేజీ తరువాయి)

వేశారు. వెంకటేశంకు మరో నాలుగేళ్ల పదవీ కాలం ఉండగానే వీఆర్ఎస్ తీసుకున్నారు. 2030 వరకు ఆయన టీజీపీఎస్సీ చైర్మన్‌గా కొనసాగనున్నారు. ప్రభుత్వం మొదటి నుంచి పూర్తిస్థాయి ఆరేళ్ల చైర్మన్‌ను నియమించాలని భావించింది. ఈ క్రమంలోనే బుర్రా వెంకటేశంను ఎంపిక చేసింది.

**నిరు పేద కుంటుంబం నుంచి..:** సీనియర్ అధికారి అయిన బుర్రా వెంకటేశం జనగాం జిల్లా ఓబుల్ కేశవాపురానికి చెందినవారు. 1968 ఏప్రిల్ 10న గౌరమ్మ, నారాయణగౌడ్ దంపతులకు నిరుపేద కుటుంబంలో జన్మించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సర్వేల్ గురుకులంలో తన పాఠశాల విద్యాభ్యాసం పూర్తిచేశారు. ప్రభుత్వ పాఠశాలలోనే పదో తరగతి పూర్తి చేసిన ఆయన ఇంటర్మీడియట్ కోసం హైదరాబాద్ వచ్చారు. ప్రభుత్వ కాలేజీలో డిగ్రీ చేస్తూ షేక్‌పేట్ పరిధిలో హోమ్ ట్యూషన్స్ చెప్తూ విద్యాభ్యాసం సాగించారు. 1990లో మొదటి అటెంప్ట్‌లోనే సివిల్స్ రాసి సెంట్రల్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం సాధించారు. 1995లో మరోసారి సివిల్స్ రాసి జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు సాధించారు.

**వివిధ హోదాల్లో సమర్థంగా.:** 1996లో ఆదిలాబాద్ జిల్లా ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్‌గా బుర్రా వెంకటేశం ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వివిధ జిల్లాలకు కలెక్టర్‌గా పనిచేసిన ఆయన.. తెలంగాణ ఏర్పడిన తర్వాత హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా నియమితులయ్యారు. గత ప్రభుత్వ హయాంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేసిన వెంకటేశం, ప్రస్తుతం విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిగా, రాష్ట్ర గవర్నర్‌కు ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు.

**రచయితగానూ అనుభవం:** ఐఏఎస్‌గా వివిధ హోదాల్లో పనిచేసిన బుర్రా వెంకటేశం.. పుస్తకాలు, పాట లు కూడా రాశారు. ఆయన రాసిన సెల్ఫీ ఆఫ్ సక్సెస్ ఇంగ్లిష్ పుస్తకం, గెలు పు పిలుపు వంటివి ప్రాచుర్యం పొందా యి. బతుకమ్మతోపాటు తల్లిదండ్రుల గొప్పతనాన్ని వివరించే 'అమ్మ గీసీన బొమ్మను నేను' అనే అద్భుతమైన పాటలు రాశారు. నిరుపేద కుంటుంబం నుంచి వచ్చిన ఆయన అంచెలంచెలుగా ఎదిగారు. ఆయన టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఎంపిక కావడంతో విద్యావేత్తలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

# పత్తి చేనులో మళ్లీ పులి గాండ్రింపు

(మొదటి పేజీ తరువాయి)

హడలెత్తిస్తోంది. కాగజ్‌నగర్ మండలంలోని ఓ పత్తి చేనులో శుక్రవారం ఓ యువతిని పొట్టనపెట్టుకున్న పెద్ద పులి.. సిర్పూ రు టౌన్ దుబ్బగూడ సమీపంలోని పత్తి చేల్లో శనివారం మళ్లీ పంజా విసిరింది. తన పొలంలో పత్తి ఏరుకుంటున్న రౌతు సురేశ్ అనే రైతుపై వెనుక నుంచి దాడి చేసింది. పక్కనే ఉన్న సురేశ్ భార్య వేసిన కేకలకు సమీపంలోని పొల్లాల్లో ఉన్నవారు కూడా అక్కడి చేరుకుని అరవడంతో పులి పారిపోయింది. శనివారం ఉదయం పది గంటల సమయంలో ఈ దాడి జరగడం గమనార్హం. తీవ్రంగా గాయపడిన సురేశ్‌ను హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కాగజ్‌నగర్‌కు అక్కడి నుంచి మంచిర్యాల ఆస్పత్రికి తరలించారు. సురేశ్ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని కుటుంబసభ్యులు తెలిపారు. కాగా, పెద్దపులి వరుస దాడులతో ప్రజలు హడలిపోతున్నారు. దీంతో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. పులి దాడి చేసిన ప్రాంతాలతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో 144 సెక్షన్ అమలు చేశారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య మాత్రమే పొ లం పనులకు వెళ్లాలని సూచించారు. శనివారం ఉదయం నుంచి డ్రోన్ల సాయంతో పులి జాడను వెతుకుతున్నారు. పులి దాడుల్లో ఓ యువతి మరణించగా, మరో రైతు తీవ్రం గా గాయపడటంపై అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పులి ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో అధికారుల సూచనలను పాటించాలని పిలుపునిచ్చారు.

# రాజకీయాలకు కేటీఆర్ బ్రేక్

## కొన్ని రోజులు విశ్రాంతి.. ప్రత్యర్థులు నన్ను మరిచిపోలేరు



**హైదరాబాద్, నవంబర్ 30:** రాష్ట్ర రాజకీయాలకు, పార్టీ కార్యక్రమాలకు కొద్దిరోజులపాటు దూరంగా ఉంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారవు ప్రకటించారు. కొంతకాలం వెల్‌నెస్ రీట్రీట్‌కు వెళ్ల నున్నట్టు శనివారం ఎక్స్ వేదికగా తెలిపారు. తాను రీఫ్రెష్ కావాలనుకుంటున్నానని పేర్కొన్నారు. తిరిగి వచ్చే వరకు తనను రాజకీయ ప్రత్యర్థులు మర్చిపోరని అనుకుంటున్నానని చమత్కరించారు. జైలు జీవితాన్ని గుర్తు చేసే బ్యాడ్జీ జీవితాంతం తనకు ఆరాధనీయమని పేర్కొన్నారు. 15 సంవత్సరాల కితం ఇదేరోజు తాను అరెస్టు అయి వరంగల్ జైలులో ఉన్నట్టు గుర్తుచేశారు. గత నెల రోజులుగా రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై విమర్శలు, ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ పార్టీ యువనేత ఒక్క సారిగా ఈ నిర్ణయం ప్రకటించడం వెనుక మతలబు ఏమిటనే చర్చ రాజకీయ సర్కిళ్లలో జోరుగా నడుస్తోంది. ముఖ్యంగా గులాబీ పార్టీ శ్రేణులతోపాటు సిరిసిల్ల నియోజకవర్గ కార్యకర్తలు ఏం జర గబోతున్నదనే ఆలోచనలో పడ్డారు. దీంతో కేటీఆర్ ఇక్కడే ఉంటారా? లేక విదేశాలకు వెళ్తారా? అనేది ఆసక్తిగా మారింది.

# 317 జీవో సమస్యల పరిష్కారానికి సర్కారు పచ్చజెండా

## దంపతులు, ఆరోగ్య కారణాలు, పరస్పర బదిలీలకు ఓకే

**హైదరాబాద్, నవంబరు 30:** రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించి 317 జీవో సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. భార్యాభర్తలు (స్పౌజ్), మెడికల్ గ్రౌండు, పరస్పర (మ్యుచువల్) బదిలీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ఆయా శాఖలను ప్రభుత్వం ఆదేశించింది. 317 జీవోపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫారసుల మేరకు ఈ మార్గదర్శకాలు జారీ చేసింది. వీటికి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం 243, 244, 245 నంబర్లతో మూడు జీవోలను జారీ చేశారు. ఆయా జిల్లాల్లో ఖాళీలు ఉంటనే ఈ కేడర్ బదిలీలు చేపట్టాలని ఆదేశించింది. ఈ బదిలీల సందర్భంగా ఆయా జిల్లాల్లో ఉన్న స్థానిక ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని స్పష్టం చేసింది. కొత్త జిల్లాల ఏర్పాటు నేపథ్యంలో ఉమ్మడి జిల్లాల నుంచి కొత్త జిల్లాలకు ఉద్యోగులను సర్దుబాటు చేసే ఉద్దేశంతో 2021 డిసెంబరు 6న అప్పటి ప్రభుత్వం జీవో నంబర్ 317ను జారీ చేసింది. ఈ జీవో ఆధారంగా దాదాపు 30 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులను కొత్త జిల్లాలకు బదిలీ చేశారు. దీంతో తాము స్థానికతను కోల్పోయామని, సొంత జిల్లా కాకుండా వేరే జిల్లాకు వెళ్లాల్సి వచ్చిందని, భార్యాభర్తల (స్పౌజ్) కేసులను పరిగణనలోకి తీసుకోలేదంటూ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. స్పందించిన ప్రభుత్వం భార్యాభర్తల కేసులు, పరస్పర బదిలీలకు సంబంధించి సడలింపులిచ్చింది. కానీ... భార్యాభర్తల కేసులకు సంబంధించి 19 జిల్లాల్లో పూర్తి స్థాయిలో బదిలీలు చేపట్టగా 13 జిల్లాల్లో స్కూల్ అసిస్టెంట్ల వరకే బదిలీలు చేపట్టారు. ఈ 13 జిల్లాల్లో పూర్తి స్థాయి బదిలీలు జరగలేదు. భార్యాభర్తల్లో ఒకరు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి, మరొకరు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి అయినా బదిలీలు చేపట్టాలన్న డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోలేదు.


# లక్ష కోట్లిస్తా.. రాత మారుస్తా

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన రైతు పండుగ విజయోత్సవ వేడుకల్లో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. పాలమూరును ఎవరో వచ్చి దత్తత తీసుకోవడ మేంటని, మనం గతిలేని వాళ్ళం కాదని, చేతకాని వారిమి అసలు కాదన్నారు. రాళ్ళపాడు నుంచి గద్వాల, ఆలంపూర్ వరకు ప్రాజెక్టును పూర్తిచేయాలని అనుకుంటే, నిధులు ఇవ్వాలని అడుగుతుంటే.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆయన అల్లుడు హరీశ్‌రావు ఎందుకు కడుతారని ప్రశ్నిస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ తెచ్చిన అంటూ గొప్పలు చెప్పుకున్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తిచేయలేకపోయారని ప్రశ్నించారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా వాటి సాగనివ్వనని స్పష్టం చేశారు. నవంబర్ 30వ తేదీకి ఓ ప్రత్యేక ఉందని, 2023 సంవత్సరంలో ఇదే రోజున గడీల పాలనను కుప్పకూల్చి ప్రజలు ప్రజాపాలనకు పట్టంకట్టిన రోజన్నారు. సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగం ఆయన మాటల్లోనే.. పాలమూరు జిల్లాలో కరువును పారద్రోల్చేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతున్నాం. ఈ జిల్లా నుంచే పారుతున్న కృష్ణమ్మ గల గలలను చూశాను. కన్నబిడ్డలను గుడిసెల దగ్గర విడిచిపెట్టి వలస వెళ్లుతున్న పాలమూరు బిడ్డలను గుంపుమేస్త్రీలు తీసుకుపోతుంటే చూశాను. తట్ట, పార పని కోసం ఆనాడు ప్రత్యేకంగా వందలాది రైతాంగాన్ని తీసుకుపోయారు. ఆ నాడు అనుకున్నా.. ఎప్పుడైనా ఏదైనా అవకాశం వస్తుంది అని.. ఇప్పుడు అవకాశం వచ్చింది. సరిగ్గా 70 సంవత్సరాల తరువాత ఉమ్మడి హైదరాబాద్ రాష్ట్రంలో బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రి అయ్యారు.. మీ బిడ్డకు గిప్పుడు అవకాశం వచ్చింది. జవాబుదారీతనంతో పనిచేయాల్సిన బాధ్యత నాపై ఉంది.

### పదేండ్లలో రెండుమార్లు సీఎం అయినా ఏం లాభం?

గత పదేండ్ల కాలంలో రెండుమార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ ఏమి చేశారో నాకంటే మీకే బాగా తెలుసు. ఆనాడు కేసీఆర్ వరివేస్తే ఉరివేసుకున్నట్లే అని చెప్పారు. ఈ ప్రజా ప్రభుత్వంలో వరివేస్తే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రూ.500 బోనస్ ఇస్తానని ప్రకటించారు. రికార్డు స్థాయిలో పంట పండించిన రైతుల ఖాతాల్లో.. మూడు రోజుల్లోనే కనకవర్షం కురిపిస్తుంటే, బీఆర్ఎస్ గుండెల్లో పిడుగులు పడుతున్నట్లు ఉంది. ఆనాడు కేసీఆర్ సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ. లక్ష 83 వేల కోట్లు ఖర్చు చేశారు. ఇందులో రూ. లక్ష 2 వేల కోట్లు కాళేశ్వరం కట్టేందుకు వినియోగించారు. ఆనాడు పండిన పంటలు కాళేశ్వరంతోనే సాధ్యం అయ్యాయని చెప్పారు. నాడు మేం ఏమి అనలేదు. వారు కట్టిన ప్రాజెక్టులో సుందిళ్ల, మేడిగడ్డ, నాలుగు విడతలు అన్నాడు.. మిత్తి నేను కడుతా అన్నాడు. 2013 నుంచి



2023 వరకు లక్ష రుణమాఫీ చేస్తానన్నారు. అఖరి సంవత్సరం అవుటర్ రింగ్‌రోడ్డును అమ్మి రూ.11వేల కోట్ల రైతుల ఖాతాల్లో వేయడం జరిగింది. రూ.8,596 కోట్లు మిత్తికే పోయాయి. అసలు చెల్లించిది కేవలం రూ.2500 మాత్రమే. ఆనాడు అవుట్ రింగ్‌రోడ్డును రూ.7,500 కోట్లకు విక్రయించారు. హరీశ్‌రావు.. నువ్వు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. మీరు మొదటి సంవత్సరంలో మాఫీ చేసి ఉంటే రూ.8,500 కోట్లతోనే రుణమాఫీ పూర్తయ్యేది. ఈ విషయాలు అన్ని పరిగణలోకి తీసుకుని, మా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సలహా తీసుకున్నా. బరాజ్‌లు కుప్పకూలి చుక్క నీరు పారకపోయినా 1 కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి చరిత్రలో 75 సంవత్సరాల్లో ఏ రాష్ట్రం ఉత్పత్తి చేయనంతగా, ఉమ్మడి రాష్ట్రం అనగా తెలంగాణలో 10, ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలు కలిపి మొత్తం 23 జిల్లాలు కలిపి ఒక్క పంటకు ఇంత మొత్తంలో ధాన్యం ఎప్పుడూ పండలేదు. 25 రోజుల్లో 22లక్షల 22వేల 62 మంది రైతు కుటుంబాలకు రూ.17,869 కోట్ల రుణమాఫీ చేశాం. 29 రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి సవాల్ విసురుతున్నా. ఇప్పటివరకు ఇంత మొత్తంలో తక్కువ సమయంలో రుణమాఫీ ఎవరైనా చేయడం జరిగిందా?. నరేంద్రమోదీ, కేసీఆర్ ఎవరు వచ్చినా, ఇద్దరూ కలసి వచ్చినా చర్చకు సిద్ధం. 3లక్షల 13వేల కుటుంబాలకు రూ.2747 కోట్ల నాల్గవ విడత రుణమాఫీ చేశాం. మొత్తంగా 25లక్షల రైతు కుటుంబాలకు 21వేల కోట్ల రూపాయాలను రుణమాఫీ చేసిన ప్రభుత్వం కేవలం తెలంగాణ ప్రభుత్వమే. గ్యారంటీల గురించి మాట్లాడాల్సి వస్తే అది కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సొంతం. దళితులకు, గిరిజనులకు, ఆదీవాసీలకు, బలహీనవర్గాలకు భూ పంపకాలు చేసి అసైన్డ్‌పట్టాలను ఇవ్వడం జరిగింది. రైతులకు అన్ని విధాలుగా సహకారం అందించిన చరిత్ర తమది. ఆనాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతులకు ఉచితంగా విద్యుత్‌ను ఇచ్చారు. రైతుబీమా అమలు చేసింది తామే అని, సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ సహకారంతో రుణమాఫీ చేశాం. రైతులను అన్ని రకాలుగా ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుంది. దీని మీద చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఎవరు వస్తారో రావాలి.

### సంబురాన్ని తెచ్చింది: డిప్యూటీ సీఎం భట్టి

రైతు పండుగ రాష్ట్ర వ్యాప్తంగా సంబురాన్ని తీసుకొచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఏడాది పాలన కూడా పూర్తి కాని ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు ఇష్టానుసారంగా మా ట్లాడటం చూస్తుంటే నవ్వొస్తుందన్నారు. పదేళ్లలో నిరుద్యోగు లు, రైతుల సంక్షేమం, ప్రజలకు బీఆర్ఎస్ చేసిందేమీ లేదన్నా రు. పాలమూరు జిల్లా మీదుగా కృష్ణానది పారుతున్నా గత ప్ర భుత్వం పట్టించుకోలేదన్నారు. పాలమూరు, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు నీరు అందించేందుకు ప్రతి నెలా రివ్యూలు ఏర్పా టు చేసి పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోయిల్‌సాగర్, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, జూరాల నిర్మాణంతోపాటు పాలమూరు పథకానికి ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వమే జీవో జారీ చేసిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా 66,77 లక్షల ఎకరాలు సాగు చేస్తే లక్షా53వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని.. రూ.లక్షా2వేల కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినా ఉపయోగం లేకపోయిందన్నారు. రాష్ట్రంలో అన్ని చోట్ల ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని.. కొనడం లేదనడం సరికాదన్నారు. గత సర్కారు చేసిన రుణమాఫీ కేవలం వడ్డీలకే సరిపోయిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15లోగా రూ.2లక్షల లోపు రుణమాఫీ చేశామని చెప్పారు. 17 రోజుల్లో రూ.18వేల కోట్లతో రుణమాఫీ చేశామని, దేశ చరిత్రలో తక్కువ రోజుల్లో ఇంత మొత్తం రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతులు పండుగ చేసుకుంటుంటే బీఆర్ఎస్ నేతలు ఏడుస్తున్నారని తెలిపారు. వ్యవసాయనికి ఏడాదిలో రూ.73 వేలకోట్లు కేటాయించామన్నారు. సంపదను సృష్టించి ప్రజలకు ఇస్తున్నామని.. ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

### రాష్ట్రాన్ని సరిచేస్తున్నాం: మంత్రి తుమ్మల

అప్పుల పాలైన రాష్ట్రాన్ని సరిచేసుకుంటూ రైతులకు మంచి చేస్తున్నామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి సమస్యనూ తమ ప్రభుత్వం పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందన్నారు. వర్షం కురిసినా.. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా రైతుల నుంచి తాము ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని అధికారులకు సైతం సూచించినట్టు తెలిపారు. రూ.2 లక్షల రుణమాఫీని 3లక్షల మందికి అందించేందుకు మహబూబ్‌నగర్ వేదిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# నేడు బీజేపీ ఛార్జిషీట్

(మొదటి పేజీ తరువాయి)

చూస్తున్నారని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని సూచించారని తెలిపారు. కేంద్రం తరపున తెలంగాణ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం అన్ని ర కాలుగా అండగా నిలబడుతామని మోదీ స్ప ష్టంగా చెప్పారన్నారు. సమావేశంలో తెలంగా ణ బీజేపీ ఇన్‌చార్జి సునీల్ బన్సల్, జాతీయ కార్యదర్శి అర్వింద్ మేనన్, తెలంగాణ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి అభయ్ పాటిల్, ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ, ఎంపీలు, ఎమ్మె ల్యేలు, పార్టీ ముఖ్య నేతలు హాజరయ్యారు.

### కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడతాం..

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన వైఫల్యాలను ఎండగడుతూ ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ఛార్జిషీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే కార్యక్రమానికి బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరుకానున్నారు. సోమాజిగూడలోని హోటల్ కత్రియాలో మధ్యాహ్నం 1.30కు ప్రత్యేకంగా సెమినార్ ఏర్పాటు చేసినట్లు బీజేపీ మీడియా ఇన్‌ఛార్జి ఎన్వీ సుభాష్ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ వైఫల్యాలపై పూర్తి చర్చ జరుగుతుందని ఆయన అన్నారు. పట్టు వదలకుండా ముందుకు సాగాలి పార్లమెంటు ఎన్నికల్లో సాధించిన అద్భుత ఫలితాల మాదిరిగానే భవిష్యత్తులోనూ పార్టీ విజయం సాధించాలని పార్టీ శ్రేణులకు బీజేపీ ముఖ్య నేతలు సూచించినట్లు సమాచారం. శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సంస్థాగత ఎన్నికల వర్క్‌షాపునకు తెలంగాణ బీజేపీ ఇన్‌చార్జి సునీల్ బన్సల్, బీజేపీ జాతీయ కార్యదర్శి అర్వింద్ మేనన్, తెలంగాణ సభ్యత్వ నమోదు ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్ హాజరయ్యారు. రాష్ట్రం నుంచి కేంద్ర పార్టీ ఏం ఆశిస్తుందో ఈ నేతలు సమావేశంలో స్పష్టం చేసినట్లు సమాచారం. ఇప్పుడు రాష్ట్రంలో బీజేపీ పరిస్థితి చాలా చక్కగా ఉందని, ఇదే టెంపోను కొనసాగిస్తూ రాబోయే స్థానిక సంస్థలు, ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్లుగా అధిష్ఠానం ఆశిస్తోందని వారు వెల్లడించినట్లు తెలుస్తోంది. దూకుడుగా వెళ్లే యువతకు, నేతలకు అవకాశాలు కల్పించాలని కోరినట్లు సమాచారం. ఈసారి గతంలో ఎప్పుడు లేనివిధంగా సంస్థాగత ఎన్నికల ప్రక్రియను సైతం నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. డిసెంబర్ 10 వరకు సభ్యత్వ నమోదు ప్రక్రియను ఇంకా కొనసాగించాలని, పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించాలని వర్క్‌షాపులో చర్చించారు.

# బంగారుకొండ!

ఆభరణాలు, బ్యాంక్ లాకర్లను గుర్తించినట్టు ఏసీబీ అధికారు లు ధ్రువీకరించారు. వీటి విలువ సుమారు రూ.17,73,53,500 ఉన్నట్టు ఏసీబీ వెల్లడించింది. మార్కెట్ ధర ప్రకారం వీటి విలువ దాదాపు రూ.170 కోట్లకు పైగానే ఉటుందని అంచనా. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలంలో నాలుగేళ్ల పాటు ఏఈఈగా పనిచేసిన నిఖేశ్‌కుమార్.. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాల అనుమతులకు నిబంధనలకు విరుద్ధంగా ఎన్వోసీలు జారీచేసి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి అక్రమంగా సంపాదించినట్టుగా తెలుస్తోంది.

### 11 ఏండ్లు.. 170 కోట్లు

2013లో నిఖేశ్‌కుమార్ ఇరిగేషన్ శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ)గా చేరారు. కేవలం 11 ఏండ్లలోనే ఈయన దాదాపు రూ.170 కోట్లు అక్రమాస్తులు కూడబెట్టిన ట్టు ఏసీబీ సోదాల్లో వెలుగులోకి రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాల అనుమతులకు సంబంధించిన ఎన్వోసీ జారీ చేసేందుకు ఓ వ్యక్తి నుంచి ఈ ఏడాది మే 30న రూ.2.50 లక్షల లంచం డిమాండ్ చేశాడు. రెడ్‌హిల్స్‌లోని రంగారెడ్డి జిల్లా ఇరిగేషన్ కార్యాలయంలో లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబ డ్డాడు. ఈయనతోపాటు ఈఈ బన్సీలాల్, మరో ఏఈఈ



కార్తీక్ ఉన్నారు. ఈ కేసులో జైలుకెళ్లిన నిఖేశ్‌కుమార్ సస్పె న్షన్‌కు గురయ్యారు. ఇదిలా ఉండగా, ఈ కేసు పురోగతిలో భాగంగా ఏసీబీ అధికారులు జరుపుతున్న దర్యాప్తులో నిఖేశ్‌కుమార్ ఆదాయానికి మించి భారీగా అక్రమాస్తులు ఉన్నట్టు గుర్తించడంతో శనివారం గండిపేట పెబెల్ గేటెడ్ కమ్యూని టీలోని నివాసంతోపాటు స్వగ్రా మం తాం డూరు, పరిగి, వరంగల్ జిల్లా పరిధిలోని బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో అడిషనల్ ఎస్పీ శివరాం, డీఎస్పీ శ్రీధర్ పర్యవేక్షణ లో ఏక కాలంలో 20 చోట్ల 20 బృందాలు తనిఖీలు చేపట్టారు. తనిఖీల అనంతరం శనివారం రాత్రి నిఖేశ్‌కు మార్‌ను అరెస్టు చేసినట్టు ఏసీబీ అధికారులు ప్రకటించారు.

# ఉసూరుమనిపించిన రైతు పండుగ

## అసెంబ్లీలో కాంగ్రెస్ పాలనను ఎండగడతాం: హరీశ్



**హైదరాబాద్, నవంబరు 30:** రాష్ట్ర ప్రభుత్వం మహబూబ్‌నగర్‌లో ఆడంబరంగా నిర్వహించిన రైతు పండుగ యావత్ తెలంగాణ రైతాంగాన్ని ఉసూరుమ నిపించిందని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించా రు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి రైతులందరికీ రుణమాఫీ, వానాకాలంతో పాటు యాసంగికి కలిపి ఎకరాకు రూ.15 వేలు రైతు భరోసా ప్రకటిస్తారనుకుంటే మరోసారి మొండిచెయ్యి చూపారన్నారు. కౌలు రైతులు, ఉపాధి కూలీలకు రైతుబంధు అతీగతీ లేకుండా పోయిందని పేర్కొన్నారు. రైతు పండుగలో సీఎం ప్రసంగం చూస్తే రైతుల పట్ల ప్రేమకంటే గిరిజనుల నుంచి భూసేకరణ చేయడంలో ఘోరంగా విఫలమయ్యామనే ఆవేదనే కనిపించిందని వ్యాఖ్యానించారు. అభివృద్ధి జరగాలంటే రైతులు నష్టపో వాలని సీఎం చెబుతున్నారని, వారిని బెదిరిస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీకి రమ్మని సీఎం తెగ పిలుస్తు న్నారని తాము ఆ సమయం కోసమే ఎదురుచూ స్తున్నామన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలన అసలు రంగు బయటపెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, మైకులు కట్ చేయకుం డా సమయం కేటాయించే దమ్ముందా అని ప్రశ్నించారు. రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా బందుపెట్టే కుట్రకు తెరతీయడం సిగ్గుచేటని విమర్శించారు. రైతుబంధు కంటే సన్నాలకు ఇచ్చే రూ.500 బోనసే మేలు అని రైతులు చెబుతున్నారని వ్యవసాయశాఖ మంత్రి చెప్పడం శోచనీయమన్నారు.

### సురేఖకు ఆ అర్హత లేదు..: ఆర్ఎస్ ప్రవీణ్

కొండా సురేఖను తెలంగాణ సమాజం తిరస్కరిం చిందని, ఆమెకు మంత్రిగా ఉండే అర్హత లేదని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆమె సంస్కారం లేకుండా మాట్లాడుతున్న తీరును ప్రజలు గుర్తించారని, ఆమె కుటుంబం గురించి వరంగల్ ప్రజలకు తెలుసన్నారు. తాను ప్రభుత్వ హాస్టల్‌లో చదువుకుని ఐపీఎస్ అయ్యానని, దేశ సేవ చేయడంతో పాటు ఏడేళ్ల సర్వీస్ వదులుకుని రాజకీయాల్లోకి వచ్చానన్నారు. రాష్ట్రంలో గురుకుల విద్యా వ్యవస్థ కుప్పకూలిందని విమర్శించారు. సంవత్సర కాలంగా విద్యా, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులు లేరని, సమస్యలపై విద్యార్థులు రోడ్డెక్కుతున్నారని పేర్కొన్నారు.

# పాత్రికేయుల సమస్యలపై పోరుకు సన్నద్ధం కావాలి

## – టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపు

హైదరాబాద్, నవంబరు 30: జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేయడమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ప్రత్యేకమని, సమస్యలపై పోరాటానికి సన్నద్ధం కావాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. జర్నలిస్టులంతా సమిష్టిగా పోరాడి హక్కులను సాధించుకోవాలని అన్నారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ ఉప్పల్ నియోజకవర్గం సమావేశం నాగార్జున నగర్ కమ్యూనిటీ హాలులో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,రాష్ట్రంలో జర్నలిస్టుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని అన్నారు. ఈ సంఘంలో సభ్య లుగా చేరే ప్రతీ జర్నలిస్టుకు సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇక్కడ చిన్న, పెద్ద భేదం లేకుండా, ప్రతి జర్నలిస్టుకు సభ్యత్వం, సమానత్వం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా హెల్త్ కార్డులు, అర్హులైన వారికి అక్రెడిటేషన్ కార్డులు సాధించేందుకు ఫెడరేషన్ కృషి చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ పోరాటం చేస్తుందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు యావత్ జర్నలిస్టులను తీవ్ర ఆందోళనకు




గురి చేస్తుందని ఆయన గుర్తుచేసారు. జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రా లలో ఇళ్ల స్థలాల సాధనకు పోరాటం చేయడానికి ఫెడరేషన్ సిద్ధమవుతుందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో జర్న లిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో సైతం అలాగే జరిగితే పోరాటం చేయక తప్పదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు

త్వరలో పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున జరిపేందుకు సన్నద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలపై సమిష్టిగా పోరాడి హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఇతర జర్నలిస్టు యూనియన్లకు భిన్నంగా ఫెడరేషన్ పనిచేస్తుందని, జర్నలిస్టుల పక్షాన నిలిచిన ఏకైక సంఘం అని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో కూడా అలాగే జరిగితే పోరాటం చేయక తప్పదని అన్నారు. జర్నలిస్టులు నిరంతరం అధ్యయనం చేయడం ద్వారా తమను తమ సంఘాన్ని బోలోపేతం చేసుకోవచ్చని వివరించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు తన్నీరు శ్రీనివాస్, ఎస్ కే సలీమా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్, పటేల్ నర్సింహులు, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు వేంపల్లి పద్మారెడ్డి, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు యావపురం రవి, కోశాధికారి బెలిదె అశోక్, కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు గడ్డమీది అశోక్, కూకట్ పల్లి నియోజకవర్గ నాయకుడు మల్లేష్, మల్కాజిగిరి అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ మేడ్చల్ నియోజకవర్గ నాయకుడు వేణు తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పల్ నియోజకవర్గం టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ

ఉప్పల్ టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గంగి కృష్ణ, కార్యదర్శిగా రామచంద్ర మూర్తి, కోశాధికారిగా నరేష్ లతో పాటు 13 మంది సభ్యులతో ఉప్పల్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా విద్యాసంస్థలు ప్రోత్సహించాలి

### అడిషనల్ డి.సి.పి నర్సయ్య

అంబర్ పేట – నవంబర్ 30బీ(వాయిస్ టూ డే): బచపన్ గ్రూప్స్ ఆఫ్ స్కూల్ స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్ సరోజినీ దేవి అకాడమీ బాగ్ లింగం పల్లిలో ఘనంగా నిర్వహించారు. 2024 – 2025 ఉడాన్ డే పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమానికి అడిషనల్ డి.సి.పి నర్సయ్య ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా విద్యాసంస్థలు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సందడి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ ఏడాది స్పోర్ట్స్ తో పాటు చదువులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రశంసా పత్రం తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ డైరక్టర్ శ్రీకాంత్ రెడ్డి. డైరక్టర్ రూపారెడ్డి మరియు ఆపరేషనల్ డైరక్టర్ కాశిక్ రెడ్డి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రత్యక్ష ప్రసారంలో పాల్గొన్న నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్



బండ్లగూడ జాగిర్, నవంబర్ 30 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి. రైతులతో ముఖాముఖీ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణుకుమార్ గౌడ్ స్థానిక రైతులు,ప్రజా ప్రతినిధులతో కలిసి నార్సింగి రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రైతుల సంక్షేమానికి సంబంధించి చర్చించినట్లు పేర్కొన్నారు.రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని సన్న వడ్ల బోనస్,రుణమాఫీ గురించి మాట్లాడినట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఆయా శాఖల అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 92% పూర్తయిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే గడువును పొడిగిస్తే బాగుంటుంది

### జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి



హైదరాబాద్:– నవంబర్ 30బీ( వాయిస్ టూ డే) ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ రాజకీయ కుల సర్వే విజయవంతంగా సాగిందని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి అన్నారు. ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారమే తెలంగాణలో కులగణన చేయడం శుభ పరిణామం. కులగణనతో ప్రజల ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయన్నారు. కేంద్రం జనగణనలో కులగణన చేయాలి. కులగణన సమాజానికి ఎక్స్ రే అని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. కులగణన విషయంలో తమ పోరాటం నిరంతరం సాగుతుందని దుండ్ర కుమారస్వామి తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్న సమగ్ర ఇంటింటి కుల గణన సర్వేకు మరింత సమయం ఇస్తే బాగుంటుందని జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి ప్రభుత్వాన్ని కోరారు. కొన్ని ప్రాంతాల్లో ఇంకా కులగణనలో వివరాలను నమోదు చేసుకోని కుటుంబాలు ఉన్నాయని, వారిని పరిగణలోకి తీసుకుని కులగణన చేయడానికి గడువును పొడిగిస్తే బాగుంటుందని దుండ్ర కుమారస్వామి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుల గణన సర్వేలో వీవీఐపీలు కూడా వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా జీహెచ్ఎంసీ ఏరియాలోనే ఎక్కువ మంది తమ వివరాలను ఎన్యుమరేటర్లకు చెప్పడంలేదని గుర్తించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే సర్వే 92 శాతం పూర్తయినట్లు అధికారులు ప్రకటించారు. 100 శాతం పూర్తవ్వడానికి ఇంకాస్త సమయం ఇవ్వాలని సూచిస్తున్నామన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

**వరుస చోరీలకు పాల్పడిన నేరస్తులు**
**ఆదిభట్ల పరిధిలో 18 తులాల బంగారం**
**కర్ణాటకలోనూ మరో 20 తులాల బంగారం చోరీ**
**నిందితుల్లో ఒకరు బాల నేరస్థుడు**
**కేసు నమోదుచేసి రిమాండ్ చేసిన పోలీసులు**
**మహేశ్వరం బీసీపీ సునీత రెడ్డి వెల్లడి**

ఇబ్రహీంపట్నం: నవంబర్ 30 వాయిస్ టుడే: వివాహాలు, శుభకార్యాలను టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేసిన పోలీసులు. ఆదిభట్ల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిపి సునీత రెడ్డి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లిలోని ట్రాంక్విల్ రీస్టార్ట్ లో ఈనెల 14వ తేదీన వివాహంలో జరిగిన చోరీని కేసును పోలీసులు చేదించడం జరిగింది. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజ్ ఘడ్ జిల్లా గులేడి , హల్కేడి, కడియా గ్రామాలలో దొంగతనాలను వృత్తిగా ఎంచుకొని, అంతర్రాష్ట్ర నేరస్తులు ముఠాగా ఏర్పడిన కొందరు వ్యక్తులు శు భకార్యాలను ఎంచుకొని అదును చూసి దొంగతనాలకు పాల్పడతారని, పోలీసులను కూడా ఈ మూడు గ్రామాలలోకి రానివ్వకుండా చూస్తారని వివరించారు.

### నేరస్తుల ప్రణాళికలు...

నిందితులు దొంగతనానికి పాల్పడే ముందు పెళ్లి వేడుకలు జరిగే ప్రాంతాలకు వెళ్లి, ముందుగా ఒక బాలుడిని పంపించి జనాలలో కలిసిపోయే విధంగా చేస్తారు. తర్వాత మరో ముగ్గురు ఫంక్షన్ హాల్ లోపటికి వెళ్లి వాళ్ళతో



కలిసిపోతారన్నారు. పెళ్లి ముఖ్యులైన మహిళలను గుర్తించి, ఎవరైతే విలువైన వస్తువులు ఉన్న బ్యాగులను భద్రపరుస్తూ ఉంటారో వాళ్ళను గమనిస్తూ ఉంటూ వాళ్లను ఏమార్చి బ్యాగులో ఉన్న నగదు బంగారాన్ని దొంగిలించి అక్కడి నుంచి పరార్ అవుతారని డిసిపి తెలిపారు.

ఈనెల 14వ తారీఖున బ్రాహ్మణపల్లి పరిధిలోని ట్రాంక్విల్ రిసార్ట్ లో జరిగిన పెళ్లి వేడుకలోకి చొరబడి చొరబడి పెళ్లి వాళ్ళతో కలిసిపోయి మమేకమై 18 తులాల బంగారు నగలను నిందితులు అపహరించి అక్కడి నుంచి హుడాయించారు. అది గమనించిన పెళ్లి కూతురి తండ్రి తమ నగలు చోరీకి గురయ్యాయని గుర్తించి ఆదిభట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

ఫిర్యాదుదారుడు ఇచ్చిన కేసు నమోదు చేసుకున్న ఆదిభట్ల పోలీసులు ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు పర్యవేక్షణలో, సీఐ రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు టీములుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టిన పోలీసులు చాకచక్యంగా ఇద్దరు నిందితులను పట్టుకున్నారని అందులో ఒకరు మైనర్(12) కాగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు డిసిపి సునీత రెడ్డి వివరాలు వెల్లడించారు. నేరస్తుల వద్ద నుండి 40,000 రూపాయల నగదు, 38 తులాల బంగారు ఆభరణాలు, ఒక కారు (%వీ 04.జుణ%.7060), ఒక సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్టు చేసిన నిందితులను రిమాండ్ కూ తరలిస్తున్నట్లు మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి వెల్లడించారు. ఈ నేరస్తులపై గతంలోనే మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర రాష్ట్రాలలో పలు కేసులు ఉన్నాయని తెలిపారు. ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 18 తులాల బంగారాన్ని చోరీ చేయగా, కర్ణాటక రాష్ట్రంలో ఇక్కడి మాదిరిగానే మరో 20 తులాల బంగారు ఆభరణాలను అపహరించినట్లు చేశారని తెలిపారు.

### చిన్నప్పటినుంచి నేరస్తులుగా...

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని, మూడు గ్రామాలలో దొంగతనాలే పనిగా ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి పిల్లలను, మహిళలను ఎంచుకొని దొంగతనాలకు పాల్పడే విధంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ క్రమంలో చిన్న వయసు నుంచే దొంగతనాలు దోపిడీలు ఎలా చేయాలనే దానిమీద తెలుసుకొని ఇతర రాష్ట్రాలలోకి చొరబడి, పెళ్లిళ్లు శుభకార్యాలలో నేరాలకు పాల్పడుతుంటారు. చదువుకునే వయసులో నేరాలకు దోపిడీలు చేస్తూ నేరస్తులుగా మారి వాళ్ళ యొక్క జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని కొందరు ఆరోపిస్తున్నారు.



## ఉప్పల్,రామంతాపూర్ డివిజన్లలో అభివృద్ధి పనులకు రూ.16.63 కోట్ల నిధుల మంజూరుకి ఆమోదం

**త్వరలో మంత్రుల చేతుల మీదుగాప్రారంభోత్సవాలు**
**ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి**
**మెట్రో వాటర్ వర్క్స్ ఎండీని కలిసిన పరమేశ్వర్‌రెడ్డి**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోనూ భారీగా నిధులను రప్పించి అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. ఉప్పల్, రామంతాపూర్ ప్రాంతాలలో మంచినీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి రూ. 16.63 లక్షల నిధులు మంజూరు చేయించినట్టుగా తెలిపారు. పరమేశ్వర్‌రెడ్డి శనివారం మెట్రో వాటర్ వర్క్స్ ఎండీ అశోక్‌రెడ్డిని కలిసి మంచినీరు, డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవాలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. అతి త్వరలోనే జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా పనుల ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు జరుగున్నట్టుగా తెలిపారు. చేపట్టే పనులు.. మంజూరైన నిధుల వివరాలు 1.ఉప్పల్ భగాయత్‌లో రూ.6.81 కోట్లతో మంచినీరు, డ్రైనేజీ పైపులైన్ల ఏర్పాటు. 2.ఉప్పల్ భగాయత్ ఫేస్–1లో రూ.4 కోట్లతో సీవరేజ్ పైపులైన్ల మరామ్మతులు, రీప్లేస్‌మెంట్లు ఇతర పనులు. 3.ఉప్పల్ డివిజన్‌లో రూ.3.98 కోట్లతో పద్మావతి కాలనీ, ఆనంద్ నగర్ ,సెవెన్‌హిల్స్‌కాలనీ,తదితర కాలనీలలో సీవరేజ్ పైపులైన్ల రీ మోడలింగ్ పనులు. 4.రామంతాపూర్‌లోని ఇందిరానగర్ మెట్లగల్లీ లో రూ.68.80లక్షలతో ఆర్‌సీసీ సీవరేజ్ పైపులైన్ల నిర్మాణం. 5.ఉప్పల్‌లోని స్వరూప్‌నగర్‌లో రూ.60లక్షలతో సీవరేజ్ పైపులైన్ల రీమోడలింగ్ పనులు. 6.రామంతాపూర్ భగాయత్ లో రూ.18.50 లక్షలతో శ్రీ రేణుక ఎల్లమ్మ బంగారు మైసమ్మ ఆలయ ప్రాంతంలో సీవరేజ్ పైపులైన్ నిర్మాణం. 7.రామంతాపూర్ భగాయత్ రూ.31 కోట్లతో కేటీఆర్‌నగర్‌లో మంచినీరు, సీవరేజ్ పైపులైన్ల నిర్మాణం పనులు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

### ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మందముల్ల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్,మంగాపురం కాలనీ సంబంధించిన బి వంశీ అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేర్పించాలని కాంగ్రెస్ నాయకుడు ఉదయ్ కిరణ్ ,తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా ?1,60,000/– రూపాయలు , పి హారిక ?2,50,000/–,ఉమదేవి 1,50,000/–ఉప్పల్ లక్ష్మ రెడ్డి కాలనీ ,మంజూరు చేయించి శనివారంరోజు ఎల్ ఓ సి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి గారు అందజేశారు.ఈ కార్యక్రమం లో తౌఫిక్ ,రఫీక్ ,తుమ్మల దేవి రెడ్డి, అలీమ్,అన్వర్ ,హనుమంత్ అఫ్గల్,తదితరులు పాల్గొన్నారు.




## అలంపూర్ జోగులాంబ శక్తిపీఠం ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మను సస్పెండ్ చేయాలి

అబిడ్స్ నవంబర్ 30 ( వాయిస్ టుడే ): అలంపూర్ జోగులాంబ శక్తిపీఠం ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మను సస్పెండ్ చేయాలంటూ జోగులాంబ ఆలయ అర్చకులు డిమాండ్ చేశారు. హైదరాబాద్ బొగ్గులకుంటాలోని ఎండోమెంట్ కమిషనర్ కార్యాలయం ముందు అర్చకులు ఆందోళనకు దిగారు. ఆనంద్ శర్మ ప్రధాన అర్చకుడిగా ఉంటూ, ఆలయ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అమ్మవారికి వచ్చే కానుకలు , ఆభరణాలు మాయం అవుతున్నాయని , ఎండోమెంట్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇటీవల అల్లంపూర్ ఎమ్మెల్యే కుటుంబంతో సినిమాకు వెళ్తే ఆయనకు తెలియకుండా ఫోటోలు తీసి బెదిరింపులకు పాల్పడ్డారని... దీనితో ఎమ్మెల్యే ఫిర్యాదుతో ఆనంద్ శర్మపై కేసు నమోదు అయిందన్నారు. జిల్లాలో వివాదాస్పదంగా వ్యవహరిస్తున్న ఆనంద్ శర్మ ను సస్పెండ్ చేయాలని , లేనిపక్షంలో వేలాదిమంది అర్చకులతో ఛలో అల్లంపూర్ కు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో హిందూ ధార్మిక సంఘం నాయకులు పులికల్ అశోక్ , వడ్డే రాజు , శేషయ్య , రవీందర్ , ప్రసాద్ , కొత్త కోట శివ స్వామి తదితరులు పాల్గొన్నారు.




హైదరాబాదు హుమైన్ నగర్‌లో వి ఆర్ కే లా కాలేజ్ నూతన.. భవనాన్ని ప్రారంభించిన శ్రీ గౌరవనీయులైన జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వి ఆర్ కే లా కాలేజ్ విద్యార్థులను లా గురించి పలు విషయాలు తెలియపరిచారు. గౌరవనీయులైన శ్రీ జస్టిస్ బి. విజయ సెన్ రెడ్డి, మరియు గౌరవ అతిథులు శ్రీమతి షాదన్ టెహ్నియాత్ మిస్టర్ సయ్యద్ అజాజ్– ఉర్ రెహమాన్, డా. మొహమ్మద్ షా ఆలం రసూల్ ఖాన్ డా.జెహ్రా ఖాన్, ప్రొఫెసర్ అహ్మదుల్లా ఖాన్, డా.బెంజమిన్ ముద్దా, వి ఆర్ కే లా కాలేజ్ యజమాన్యం ఈ పలువురులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 1 డిసెంబరు 2024




## ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేకి ఎన్ఏఏసీ ఏ గ్రేడ్ సర్టిఫికెట్ రావడంతో లెక్చరర్స్ పై మరింత బాధ్యత పెరిగింది

### :- రెవరెండ్ బ్రదర్. అరుణ్ ప్రకాష్

ఉప్పల్( వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్లోని లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళశాలకు ఎన్ఏఏసీ ఏ గ్రేడ్ సర్టిఫికెట్ లభించడం ఎంతో సంతోషకరమని రెవరెండ్ బ్రదర్. అరుణ్ ప్రకాష్, కరస్పాండెంట్, రెవరెండ బ్రదర్. వాన్ జైరెక్టర్ జయంటి రెడ్డి లు అన్నారు. ఈ సందర్భంగా కళశాల ప్రాంగణంలో శనివారం నిజయోత్సవ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ బ్రదర్. అరుణ్ ప్రకాష్, కరస్పాండెంట్, రెవరెండ బ్రదర్. వాన్ జైరెక్టర్ జయంటి రెడ్డి ప్రిన్సిపాల్ పాల్గొన్నారు. ఈ విజయంలో భాగస్వాములైన కళాశాల లెక్చరర్స్ ను, ముఖ్య అతిధులను, సిబ్బందిని సత్కరించారు. కళశాల కరస్పాండెంట్ బ్రదర్ అరుణ్ ప్రకాష్ మాట్లడుతూ ఈ విజయం వల్ల కళశాల భాద్యత మరింత పెరిగిందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో ఈ కళాశాల "అటానమస్" కు వెళ్ళాలి, విద్యా విధానం ఆధునాతన పద్దతులు అనుసరించి ఉన్నత శిఖరాలను చేరాలాని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐఓఏసి కోర్డానెటర్ ప్రశాంత్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.




## కామర్స్ & బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో "స్వచ్ఛ భారత్ అభియాన్"

సికింద్రాబాద్, నంబరు 30 (వాయిస్ టుడే ప్రతినిధి): సమాజంలో పర్యావరణాన్ని కాపాడటం, శుభ్రత, పర్యావరణ అవగాహన కోసం సుస్థిర విధానాలు, పద్దతులను ప్రోత్సహించాలని కామర్స్ & బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఇంద్రకంటి శేఖర్ చెప్పారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ క్యాంపస్, అనుబంధ కళాశాలల్లో స్వచ్ఛత, పరిశుభ్రత పాటించాలని అందుకోసం అవసరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్న ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం పిలుపుతో కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రిన్సిపల్ ఆచార్య ఇంద్రకంటి శేఖర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ, పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, ప్లాస్టిక్ రహిత క్యాంపస్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేద్దామని కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. సమున్నత, డీన్ బిజినెస్ మేనేజ్మెంట్ ఫ్యాకల్టీ సీనియర్ ప్రొఫెసర్ డి. శ్రీరాములు, వాణిజ్య విభాగం డీన్ ప్రొఫెసర్ కృష్ణ చైతన్య, వాణిజ్య విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. గంగాధర్, అధ్యాపకులు ప్రొఫెసర్ వై. జహంగీర్, ప్రొఫెసర్ వి. సుధ, ప్రజాసంబంధాల అధికారి ప్రొఫెసర్ ప్యాట్రిక్, ప్రొఫెసర్ స్మితా సప్రాణి, ఎ.ఆర్ బాలకృష్ణ సహా విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు ఉద్యోగులు పాల్గొన్నారు.




## గురుకుల సంక్షేమ హాస్టళ్లలో చనిపోయిన విద్యార్థులవి ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే

### ఏబీవీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ పృథ్వి తేజ

సికింద్రాబాద్, నవంబర్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి): గురుకుల సంక్షేమ హాస్టల్లలో చనిపోయిన 50 మంది విద్యార్థులవి ముమ్మాటికి ప్రభుత్వ హత్య లేనని ఏబీవీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ పృథ్వి తేజ అన్నారు. విద్యార్థుల మరణాలకు నిరసనగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిజాం కళాశాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పృథ్వి తేజ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో సంవత్సర కాంగ్రెస్ పాలన లో 51 మంది నిరు పేద విద్యార్థులు ఫుడ్ పాయిజన్, పాముకాటు, పెచ్చులూడటం వంటి కారణాలతో మరణించారనీ, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని అన్నారు. గురుకుల సంక్షేమ హాస్టళ్ల లోని విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి కనీసం మరణించిన విద్యార్థుల కుటుంబాలను పరామర్శించట్లేదని ఈ కాంగ్రెస్ పాలన లో విద్య వ్యవస్థను పూర్తిగా విస్మరించారని ఈ కారణంగా రాష్ట్రంలోని అన్ని రకాల విద్యా వ్యవస్థలు నిర్వీర్యం అయిపోతున్నాయన్నారు, నిన్న వేసిన టాస్క్ ఫోర్స్ వల్ల ఎటువంటి లాభం లేదని, ఈ సమస్య పరిష్కారానికి సరైన విచారణ జరిపించి మరణానికి కారణమైన అధికారులను కఠినంగా శిక్షించాలన్నారు లేని పక్షంలో ఏబీవీపీ తీవ్రమైన ఆందోళనలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో గోల్కొండ జిల్లా కన్వీనర్ విక్రమాదిత్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు %డ% నిజాం కళాశాల అధ్యక్షులు రామకృష్ణ, బషీర్ బాగ్ టౌన్ సెక్రటరీ మోక్షిత్, టౌన్ విస్ ప్రెసిడెంట్ నిజాం కళాశాల సెక్రటరీ అంజన్ ,సుజీత్ ఉమేష్,విశ్వంత్,సతీష్ , చారి, నరసింహ , దినేష్ , విఘ్నేష్ , అభి , లోకేష్ , యోగేష్ , రవి , మరియు ఇతర కార్యకర్త మిత్రులు పాల్గొన్నారు.

# స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా ఇవ్వాలి. విధులను నిజాయితీతో నిర్వర్తిస్తూ అంకితభావంతో పనిచేయాలి

## నూతన కానిస్టేబుళ్లకు దిశా నిర్దేశం రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు



సికింద్రాబాద్, నవంబర్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి): విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించాలని రాచకొండ సిపి సుధీర్ బాబు శనివారం రోజు నుండి కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు దిశానిర్దేశం చేశారు. రాచకొండ నుండి 265 సివిల్ 466 ఏఆర్ కలిపి మొత్తం 731 మంది సెలెక్ట్ అయి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని కమీషనరేట్ లోని వివిధ స్టేషన్లకు కేటాయించబడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ పోలీసు శాఖలో పని చేయడం అనేది ప్రజలకు అత్యంత చేరువగా ఉంటూ సేవ చేసే గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. పోలీసుశాఖ మిగిలిన ఇతర ప్రభుత్వ ఉద్యోగాలతో పోలిస్తే ఎంతో భిన్నమైనదని, ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీసు ఉద్యోగ బాధ్యతల్లో చేరిన మరుక్షణం నుండే ఎన్నో సవాల్లను ఎదుర్కొంటాడని శాంతి భద్రతల పరిరక్షణ కోసం అనుక్షణం పాటుపడతాడని పేర్కొన్నారు. పోలీసు శాఖలో ఏ హోదాలో ఉద్యోగంలో చేరినప్పటికీ ప్రతి ఒక్కరూ శాంతిభద్రతల పరిరక్షణలో సమాన ప్రాధాన్యత, బాధ్యత కలిగి ఉంటారని అన్నారు. నూతన కానిస్టేబుళ్లకు ఉన్నతాధికారుల నుండి సంపూర్ణ సహాయ సహకారాలు అందుతాయని, వారి సూచనలకు ఆదేశాలకు అనుగుణంగా క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు.

నూతన కానిస్టేబుళ్ల అందరికీ వారి వారి శక్తి సామర్థ్యాలకు, విభిన్న నైపుణ్యాలకు తగినట్టుగా అవకాశాలు కల్పించబడతాయని పేర్కొన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న సైబర్ క్రైమ్ వంటి సాంకేతికపరమైన నేరాల నేపథ్యంలో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారిని అటువంటి చదువులు చదివిన వారికి సైబర్ క్రైమ్, ఐటి సెల్ వంటి విభాగాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. నేర నియంత్రణలో శాంతిభద్రతల పరిరక్షణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అత్యున్నత స్థాయిలో రాచకొండ పోలీసులు వినియోగిస్తున్నారని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు.

బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని , విధి నిర్వహణలో కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యమివ్వాలన్నారు. పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిని ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ ఉద్యోగంతోనే ఆగిపోకుండా ఆసక్తి ఉన్నవారు మరింత మంచి ఉద్యోగాల కోసం ఉన్నత హోదా కోసం శ్రద్ధగా తమ విశ్రాంతి సమయాన్ని వాడుకొని చదువుకోవాలని మరింత మంచి ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డిసిపి పద్మజ, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర, మహేశ్వరం డిసిపి సునీత, డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు, ఎస్ఓటి డిసిపి రమణారెడ్డి, ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు, ఉమెన్ సేఫ్టీ డిసిపి ఉషా విశ్వనాథ్, ట్రాఫిక్ డిసిపి 1 మనోహర్, డీసీపీ ఎస్ఓటి 2 మురళీధర్, అడిషనల్ డిసిపి సీ.ఎస్.డబ్ల్యూ వెంకట్ రెడ్డి, అడిషనల్ డిసిపి శ్యాంసుందర్, ఏసీపీ లు ఇమాన్యుల్, సురేష్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## సీఎం నిధులతో మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి మరింత కృషి చేస్తాం

### నెమలి అనిల్ కుమార్

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

ఉప్పల్, నవంబర్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో మల్లాపూర్ డివిజన్ లోని పలు రోడ్డుల పనులకోసం సీఎం నిధులతో 60 లక్షల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా శనివారం గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ... రానున్న రోజులలో సీఎం నిధులతో మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు బెల్లం శ్రీనివాస్, పీజీ.సుదర్శన్, జమీలా బేగం, మక్తాల బాలరాజ్ గౌడ్, దంతూరి రాజు గౌడ్, ఎం.శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు కప్పరా సాయి గౌడ్ మల్లాపూర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కోయగూర బాలరాజ్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ జానీ భాయ్, జోష్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్,సెక్రటరీ రూపేందర్,ఎస్వి.కిట్టు,కరుణాకర్ గౌడ్, చారీ,సురేష్, వర్మ, మైనారిటీ అధ్యక్షులు ఫాస్సిద్దీన్,సోనీ గౌడ్, నజ్మా, మహిళా అధ్యక్షురాలు శైలజ, జనరల్ సెక్రటరీ ఇంతియాజ్ బేగం,వర్కింగ్ ప్రెసిడెంట్ లావణ్య, జాయింట్ సెక్రటరీ ఇజరోతబోను, ఎస్సి సెల్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి,అక్కుహరి, వినేష్,గోవింద్,రఘు,సురేష్,ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బస్తి వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## హైదర్ నగర్ లో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

### పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, నవంబర్ 30(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రాంనరేష్ నగర్ లో రోడ్డు నిర్మాణ పనులు పూర్తయిన శుభసందర్భంగా రాంనరేశ్ నగర్ కాలనీ వాసులు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృత్ణతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రాంనరేష్ నగర్ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని, రోడ్డు పనులు పూర్తవడం చాలా సంతోషకరమైన విషయం అని,రాం నరేష్ నగర్ కాలనీ ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, అదేవిధంగా కాలనీలో అసంపూర్తిగా మిగిలిన రోడ్లు త్వరలోనే పూర్తి చేస్తానని గాంధీ తెలిపారు. అదేవిధంగా కాలనీ లలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని, సీసీ రోడ్ల ఏర్పాటు కు కృషి చేస్తానని ,త్వరలోనే కాలనీ లలో పర్యటిస్తానని గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులదరి కృషితో ఆదర్శవంతంగా కాలనీలుగా తీర్చిదిద్దుతామని గాంధీ తెలిపారు. ఏ సమస్య తలెత్తినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, ఎల్లవేళలో ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతుల రాజేందర్, చాట్ల రవి, వెంకటేష్ యాదవ్, సత్యనారాయణ, మహేందర్ రెడ్డి, కోట శ్రీనివాసరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గతంలో మెస్ చార్జీలు అద్దెలు చెల్లించని బీఆర్ఎస్ నేతలు రాజకీయం చేస్తూ ముసలి కన్నీరు కారుస్తున్నారు

### - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్‌పల్లి, నవంబర్ 30(వాయిస్ టుడే) తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనని చూసి ఓర్వలేక ఏదో ఒక రకంగా దెబ్బతీయాలని బీఆర్ఎస్ నేతలు ఫార్మ్ హౌస్ లో కూర్చుని గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కుట్రలకు, అధికారులపై దాడులకు పాల్పడుతున్నారని శనివారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేల కొనుగోలు ఫాం హౌస్ కుట్ర వర్క్ ఔట్ కాలేదని ఇప్పుడు కేసిఆర్ ఫార్మ్ హౌస్ లో కూర్చుని గురుకులాల్లో కొందరితో గులాబీ నేతలు కుమ్మకై ఫుడ్ పాయిజన్ కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గురుకులాల సెక్రెటరీగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నప్పుడు అద్దె భవనాలన్నీ ఆయన అనుచరులవే అని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అసలు గురుకులాల బాట ఎందుకు పట్టారో చెప్పాలని డిమాండ్ చేసారు. మీ కుట్రలతో విద్యార్థుల ఉసురు పోసుకోవద్దని ప్రవీణ్ కుమార్ ను హెచ్చరించారు. ప్రవీణ్ కుమార్ ను కేసీఆర్, కేటీఆర్ లు పావుగా వాడుకుంటున్నారని, పెద్ద దొర, చిన్న దొర కుట్రలకు బలి కావద్దని, ప్రభాకర్ రావు విదేశాల్లో తలదాచుకున్నట్లు ప్రవీణ్ కుమార్ ఆ పరిస్థితి వస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎంతో మంది విద్యార్థులు చనిపోయారని, కనీసం వారి గురించి వాళ్ళ కుటుంబాల గురించి పట్టించుకోలేదు, కానీ ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు ముసలి కన్నీరు కారుస్తున్నారని, గతంలో మెస్ చార్జీలు అద్దెలు చెల్లించని వాళ్ళు ఇప్పుడు రాజకీయం చేస్తున్నారని అన్నారు. అన్ని గురుకులాలు ఒకేచోట ఉండాలని ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రభుత్వం తీసుకొస్తుంటే బీఆర్ఎస్ ఫుడ్ పాయిజన్ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. గురుకులాల్లో మేస్ చార్జీలు పెంచాము సౌకర్యాలు పెంచాము పేద వర్గాల పిల్లల భవిష్యత్తు కోసం ఈ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తెస్తూ వారి అభివృద్ధికి పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో జరుగుతున్న ఘటనల వెనుక ఉన్న కుట్రలను బయటకు తీసి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## తెలంగాణ యూత్ డే గోడ పత్రికను ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

కూకట్‌పల్లి, నవంబర్ 30(వాయిస్ టుడే) తెలంగాణ జన సమితి అనుబంధ యువజన సమితి, విద్యార్థి జన సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎర్ర వీరన్న ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 3 న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో "తెలంగాణ యూత్ డే" సదస్సు గోడ పత్రికను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శేరి సతీష్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమరుల స్ఫూర్తిని మరిచి పరిపాలన చేసిందని, గత నాలుగు సంవత్సరాలుగా అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని తెలంగాణ యూత్ డేగా నిర్వహిస్తున్నామన్నారు ఈ సందర్భంగా నిరుద్యోగుల, యువత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం మేము లేవనెత్తిన జాబ్ క్యాలెండర్ ఏర్పాటు, రెగ్యులర్‌గా ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదల, మెస్ బిల్లుల పెంపు, స్కిల్ సెంటర్ల ఏర్పాటు తదితర డిమాండ్లను పట్టించుకోలేదు. కానీ 10 నెలల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వీటిని పరిష్కరించిందని అన్నారు. గత పదేళ్ళలో బీఆర్ఏస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగులను తయారు చేసిందని, కానీ ఒక లక్షా యాభైవేల ఉద్యోగాలు భర్తీ చేశామని తప్పుడు ప్రచారం చేసుకుంది. పది నెలల ప్రజా ప్రభుత్వంలో 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది. జాబ్ క్యాలెండర్ ద్వారా మరిన్ని నోటిఫికేషన్లను జారీచేస్తుంది. గత బీఆర్ఏస్ పాలనలో ప్రయివేటు, ఐటీ రంగాలలో కూడా తెలంగాణ భూమి పుత్రులకు ఉద్యోగాలు దక్కలేదని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేసి ఆయా రంగాలలో ఉద్యోగ ఉపాధి కల్పన మీద దృష్టి పెట్టింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిరుద్యోగులు, యువత తరపున కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో యువత సమగ్రాభివృద్ధికై ఒక యువజన విధానం రూపొందించాల్సి ఉంది. తెలంగాణ స్థానిక యువకులకే పరిశ్రమలలో మెజారిటీ ఉద్యోగాలు దక్కేలా ఒక ప్రత్యేక చట్టం రావాలి అలాగే, గంజాయి, డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా తెలంగాణను నిర్మించుకోవాలి. ఈ కార్యక్ర మంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ చౌదరి, శ్రీధర్ చారి,గిరి నాయుడు,రాజు ముదిరాజ్, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు కృషి చేసింది బీఆర్ఎస్సే: దాస్యం

**కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల కల**

**కాంగ్రెస్, బీజేపీ రెండు తెలంగాణకు అన్యాయం చేశాయి**

**ప్రధాని, కేంద్ర మంత్రుల దృషికి తీసుకెళ్లిన కేసీఆర్**

**రైల్వే సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతాం**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేసిందని మాజీ ఛీఫ్ విప్, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శనివారం కాజీపేట రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి వినయ్ భాస్కర్ మీడియాతో మాట్లాడారు. 60 ఏండ్ల స్వరాష్ట్ర స్వప్నం ఎలాగో 40 ఏండ్ల కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల కల అని అన్నారు. నాడు ఉద్యమ సమయంలో శ్రీకృష్ణ కమిటీ కి కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. నాటి ఉద్యమ నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, నాటి పార్లమెంట్ సభ్యులు, మేము కలిసి విభజన చట్టంలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, ట్రైబల్ యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని పొందుపర్చేలా ఒత్తిడి చేశామని తెలిపారు. కోచ్ ఫ్యాక్టరీ గురించి గల్లీ నుంచి ఢిల్లీ దాకా కొట్లాడామని.. నా చిన్నతనం నుంచి కోచ్ ఫ్యాక్టరీ ఉద్యమం నడుస్తూ వస్తోందని, ఆ ఉద్యమాన్ని నిరంతరం కొనసాగేలా బీఆర్ఎస్ శ్రేణులు కృషి చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండు కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు విషయంలో తెలంగాణకు అన్యాయమే చేశాయని, కాంగ్రెస్ సర్కారు హయాంలో తెలంగాణకు రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీ పంజాబ్ లోని లాతూరు తరలించిందని, బీజేపీ సర్కారు కోచ్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయం అంటూనే మహారాష్ట్ర లోని దాహొద్ కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి తెలంగాణకు అన్యాయం చేశాయని మండిపడ్డారు. మా పార్లమెంట్ సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని అడిగితే ఏర్పాటు చేయలేం అని.. అవసరం లేదని.. నాటి, నేటి బీజేపీ కేంద్ర సర్కారు చెప్పిన మాటలను గుర్తుచేశారు.

**నిర్విరామ కృషి..**

నేను కార్పొరేటర్ గా ఉన్నప్పటి నుంచి నిన్నటి వరకు వివిధ దశల్లో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం కలిసి వచ్చే ఉద్యమ శక్తులతో కలిసి పోరాటం చేయడం జరిగిందని వినయ్ భాస్కర్ అన్నారు. నాడు 1970 – 80 దశకంలో కమ్యూనిస్ట్ నాయకులైన భగవాన్ దాస్, సీపీఐ, సీపీఎం, రైల్వే ఉద్యోగులు, ఇక్కడి ప్రాంత వాసులు కోచ్ ఫ్యాక్టరీ కోసం పోరాడారని గుర్తుచేశారు. నేను శాసనసభ్యుడి ఉన్న తరుణంలో సైతం అసెంబ్లీ వేదికగా కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు ఆవశ్యకతను సభ దృష్టికి, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, తదనంతరం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కోచ్ ఫ్యాక్టరీ అంశాన్ని ప్రధాని, కేంద్ర మంత్రుల దృషికి తీసుకెళ్లారన్నారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు కావాల్సిన స్థలాన్ని సైతం నాటి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి అప్పగించిందన్నారు. కాజీపేట్ రైల్వే డివిజన్ , రైల్వే వ్యాగన్ కోచ్ ఫ్యాక్టరీ మరియు రైల్వే సమస్యలపై కేంద్ర రైల్వే శాఖామంత్రి పీయూష్ గోయల్ కు, కేంద్రమంత్రులకు తెలంగాణ ఎంపీలు, రాజ్యసభ సభ్యులతో కలిసి పలుమార్లు కలిసి వినతిపత్రాలు అందజేయడం జరిగిందన్నారు.

దక్షిణ మధ్య రైల్వే జీఎంలు 8 నుంచి 10 మంది మారితే పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రతీ జీఎంను కలసి కోచ్ ఫ్యాక్టరీ, కాజీపేట డివిజన్ ఏర్పాటు కోసం కలిశామన్నారు. వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు ప్రకటన చేసినప్పుడు మొదటగా నిరసన ధర్నాలు చేసింది బీఆర్ఎస్ మాత్రమే అని, అఖిల పక్షం నేతలను తీసుకెళ్లి దక్షిణ మధ్య రైల్వే అధికారులను కలవడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలు కోచ్ ఫ్యాక్టరీ విషయంలో తెలంగాణకు అన్యాయం చేశాయని, వారు చేసిందేమి లేదని వినయ్ భాస్కర్ అన్నారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రకటనను స్వాగతిస్తున్నామని.. ప్రజల అభీష్టాన్ని అర్థం చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని.. అయితే ప్రకటనలకే పరిమితం కాకుండా కోచ్ ఫ్యాక్టరీ, డివిజన్ ఏర్పాటును సాధ్యమైనంత త్వరగా చేపట్టాలని, 60 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని, ఇక్కడ ఐటీఐ కాలేజీ తీసుకొచ్చాం.. వారికి ఇక్కడే అప్రెంటిషిప్ కల్పించాలని, చిరువ్యాపారులకు వెండింగ్ జోన్లు కట్టించాలని, బోడగుట్ట ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని నాటి ప్రభుత్వంలో రూపొందించిన ప్రణాళికలను ముందుకు తీసుకెళ్లి నిధులు విడుదల చేసి, బ్రిడ్జి నిర్మాణం అయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు.

కాజీపేటలో ఎమ్మార్వో ఆఫీస్, కమ్యూనిటీ హాళ్లు, అంతర్గత రోడ్లు, పలు సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని తెలిపారు. కొందరు అవగాహన లేకుండా తాము అంటే తాము కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు కృషి చేశాం అంటే నవ్వొస్తోందని, మరికొందరు అవాకులు, చెవాకులు పేలుతున్నారు. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కాజీపేట వాసులు, రైల్వే సంబంధిత సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతాం అని తెలియజేశారు. అనంతరం బీఆర్ఎస్ శ్రేణులు కాజీపేట జంక్షన్‌లో టపాసులు కాల్చి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సంకు నర్సింగ్, ఇండ్ల నాగేశ్వర్ రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనార్ధన్ గౌడ్, నార్లగిరి రమేష్, సుంచు కృష్ణ, పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, డివిజన్ అధ్యక్షులు దువ్వ కనక రాజు, పాలడుగుల శివ, బెదరకోట రంజిత్, హరినాథ్, మాజీ డివిజన్ అధ్యక్షులు బరిగెల వినయ్, నాయకులు కాటాపుర్ రాజు, షేక్ మహమూద్, సర్వర్, సోని, రామ్మూర్తి, 47వ డివిజన్ నాయకులు గబ్బెట శ్రీనివాస్, ప్రభాకర్, శంకర్, అఫ్జల్, మతిన్, హుస్సేన్, రాజు, నగేష్, ఆదిత్య, సందీప్, దశరథం, 62వ డివిజన్ నాయకులు యాదగిరి, మల్లేశ్, రఘురాం, అశోక్, భిక్షపతి, రామస్వామి, సుధాకర్, రవి, విజయ, శ్రీను, ప్రభాకర్, శంకర్, రాజేందర్, 63వ డివిజన్ నాయకులు రాంచందర్, శేఖర్, శ్రీను, విష్ణుమూర్తి, వెంకటస్వామి, సునీల్, విద్యార్థి నాయకులు గంద్రకోట రాకేష్ యాదవ్, పబ్బోజు శ్రీకాంత్ చారి, గొల్లపెల్లి వీర స్వామి, పిట్టల కళ్యాణ్, స్నేహిత్, వర్తక, వాణిజ్య, ఆటో కార్మికులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి.. లేకుంటే ప్రజాక్షేత్రంలో వారికి అవమానం తప్పదు

**:- కాంగ్రెస్ భువనగిరి మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- బీఆర్ఎస్ పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని భువనగిరి కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి హెచ్చరించారు. భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని తట్టుకోలేకనే లేనిపోని అబద్ధాల మాటలు మాట్లాడుతున్నారన్నారు. గత పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏమి లేదని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజల నుండి ఓట్లను దండుకోవడానికి బీఆర్ఎస్ అభివృద్ధి పనులు అంటూ కొబ్బరికాయలు కొట్టి చేతులు దులుపుకున్నారే తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ వచ్చిన కొద్ది కాలంలోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అన్ని రంగాల అభివృద్ధికి నిధులు తీసుకువస్తున్నామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బునాది గాని కాలువకు 219 కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేయించి, గెలిచిన 10 నెలల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నియోజకవర్గానికి తీసుకువచ్చి చిరకాల కోరిక అయిన మూసి ప్రక్షాళన కు ముందడుగు వేయించిన ఘనత ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడానికి కుంభం అనిల్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలో ముందడుగు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ మండల ప్రెసిడెంట్ పాశంశివానంద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఫకీర్ కొండల్ రెడ్డి, నానం కృష్ణ గౌడ్, కనుకుంట్ల బాబురావు, నరాల వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత మనందరి బాధ్యత అంటూ శ్రీ నలంద విద్యార్థుల మోగా ర్యాలి




వాయిస్ టుడే తొర్రూర్ నవంబర్ 30: తొర్రూర్ పట్టణంలని శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు ప్రతినెల నిర్వహించే స్మార్ట్స్ లివింగ్ ప్రోగాంలో భాగంగా సేఫ్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక (టాఫిక్ ద్. పైన పొల్లని రొడ్డు భద్రత రాంజీనాయక్ మరియు ఆరాంచంద్.. గురించి, (టాఫిక్ నియను నిబంధనల గురించి విద్యార్థులలో కలిసి పట్టా ప్రజలకు అవగాహన కల్పించారు.

పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవిందర్ మాట్లాడుతూ ప్రతి వాడద దారుడు విధిగా హెల్మెట్ ధరించడం, అదేవిధంగా సీట్ బెల్ట్ ధరించడం అనేది తప్పనిసరి అని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు (అఖిల హరిగి, ఆశ్రితక వీఫేర్నిష్) బైక్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించడం రైడర్ భద్రత కోసం ఉద్వేశించ బడిందని అదేవిధంగా (డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సీటబెట్టాలు ధరిచడు పరిమిత వేగంతో డ్రైవింగ్ చేయడం, మధ్యం సేవించి, వాహనాలు నడపకుడద పాందాచారులకు దారి ఇవ్వడం, అత్యంత హాని కలిగించే అవకాశం ఉన్నందున (టాస్టిక్ సిగ్నలు సంకేతాలనుసరించడం వంటి నియమాలను తెలిపారు కార్యక్రమం భాగంగా కార్లం సీట్ బెల్ట్ ధరించం... వారికి హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపు వారికి పుష్పగుచ్చాలు అందజేసి (ట్రాఫిక్ ని సంభనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్- మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్-మల్లెంపా శ్రీవాద్య, డి.డి.యా-చేతన్, ఏజియం- పదాకర్, జెడ్. ఏ.సి-శివకోటేశ్వరరావు, అకడక్ డీన్ - యాకన్న, ప్రైమరీ-కా-ఆర్డినేటర్- అశ్వని, ప్రైమరి ఇంచార్జపు ప్రీప్రైమర్ ఇంచార్జ్ శ్వేతారెడ్డి, స్మార్ట్స్ లివింగ్ (పొగాం ఇంచార్జ్-కెస్వాతి, పిఇటి- నవీన్, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గన్నారు.

# నేటి నుంచి 9వరకు ప్రజాపాలన విజయోత్సలను ఘనంగా జరుపుకోవాలి

**- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం రోజు ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణపై కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. డిసిపి రాజేష్ చంద్ర,రెవిన్యూ అదనపు జిల్లా కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ , జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లతో డిసెంబర్ 1 నుండి 9వ తేది వరకు ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణపై కలెక్టర్ గూగుల్



మీట్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన విజయోత్సవాలలో ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేస్తూ ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన తేదీల్లో ప్రణాళికాబద్ధంగా వారి శాఖల ద్వారా కార్యక్రమాలను నిర్వహించి రోజువారీ నివేదికలను డాక్యుమెంటరీ ద్వారా సమర్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ మరియు ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు.

డిసెంబర్ 1 న తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంవత్సరంలో సాధించిన లక్ష్యాలపై విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక, ఉన్నత, ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయిల్లో వకృత్వా, వ్యాసరచన పోటీల, నిర్వహించాలని అన్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బాలానగర్ నూతనంగా ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కూకట్‌పల్లి, నవంబర్ 30(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ లోని ఇంద్రా నగర్ లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ముదిరాజ్ సంఘం భవన నిర్మాణాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ డివిజన్‌లో ముదిరాజ్ సంఘ సభ్యులందరూ కలిసి కట్టుగా పట్టుదలతో భవన నిర్మాణానికి కృషి చేయడం ఆనందంగా ఉందని, ఈ మేరకు సంఘ సభ్యులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇంద్రానగర్ లో ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన కోసం అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూసాపేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బాలస్వామి, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, కోశాధికారి యు. స్వామి, సలహాదారులు బంగారయ్య, పిట్ల రాజు, రాజులు, స్వాతి ముదిరాజ్, మురళి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## మరుగుదొడ్డిని పరిశుభ్రముగా వుంచుదాము - ఆరోగ్యంగా జీవిద్దాము

**– యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- నీరు పారిశుద్ధ్య కమిటీ సమావేశము స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ అద్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ మన మరుగుదొడ్డి – మన ఆత్మ గౌరవము. మరుగుదొడ్డిని పరిశుభ్రముగా వుంచుదాము – ఆరోగ్యంగా జీవిద్దాము ..అనే అంశములపై సమీక్ష నిర్వహించడం జరిగింది.

యాదాద్రి భువనగిరి జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 31504 మరుగుదొడ్ల నిర్మాణము స్వచ్ఛ్ భారత్ మిషన్ కార్యక్రమములో నిర్మాణ పనులు పూర్తి అయినవని అన్నారు.కొత్తగా 663 మరుగుదొడ్డి నిర్మాణము కోసం సాంక్షన్ అయి వున్నా వాటిని పూర్తి చేయాలని అన్నారు. గ్రామానికి 4 చొప్పున జిల్లాలో 1712 కమ్యూనిటీ సోక్‌పిట్స్ నిర్మాణము చేపట్టాలని అదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ సి.ఇ.ఓ శోభారాణి,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయితీ అదికారి సునంద, డి ఎం హెచ్ ఓ మనోహార్,డి డబ్ల్యు ఓ నర్సింహరావు,విద్య శాఖ అధికారి సత్యనారాయణ,ఇఇ ఇరిగేషన్ నర్సింహ్మా అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అదికారి సురేష్,ఇతర అదికారులు పాల్గొన్నారు.



## డేటా ఎంట్రీని పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సామాజిక కుల గణన డేటా ఎంట్రీ ప్రక్రియను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు. గ్రామాల్లో సేకరించిన సమాచారాన్ని పక్కాగా ఆన్ లైన్ చేయాలన్నారు.ఎలాంటి తప్పులు దొర్లకొండ,ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఆన్ లైన్ చేయాలన్నారు.డేటా ఎంట్రీ అనేది సరిగ్గా చేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో రైతు పండుగ వేడుకల్లో భాగంగా కొలనుపాక చౌరస్తా లో చాయ్ తాగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.అటు వైపు గా వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణికుల తో మాట్లాడుతూ మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత సౌకర్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

## భువనగిరిలోని వడపర్తి,తాజ్ పూర్,అనంతారం, హన్మపురం, చెరువులలో నీరు నింపేందుకు అధికారులకు ఆదేశాలు

**– భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి నియోజకవర్గంలోని వడపర్తి, తాజ్ పూర్, అనంతారం, హన్మపురం, చెరువులలో నీరు నింపుటకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఆర్డీవో క్రిష్ణా రెడ్డి తో, నీటిపారుదల అధికార్లతో కలిసి చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండలం రుస్తాపుర్ చెరువు నుండి వడపర్తి కత్వకు వచ్చే కాల్వను పెద్దతండా,పల్లెపహాడ్ వద్ద ఆగిన కాల్వ పనులను పరిశీలించి రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు ఉన్నారు. అనంతరం రైతులతో మాట్లాడి సమస్యను పరిశ్కరించాలని ఆర్డీవో కి తెలిపారు. చెరువులు నిండితే వేల ఎకరాలకు నీరు అందుతుందని అన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



వాయిస్ టుడే తొర్రూర్ నవంబర్ 30: ఆగస్టు నెలలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుర్ర. శ్రీకాంత్ కుటుంబానికి తోరూర్ మొబైల్ యూనియన్ సభ్యులు వారి కుటుంబానికి 30,000/-ఆర్థిక సహాయం అందించడం జరిగింది వారి కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకుంటా మని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తొర్రూరు మొబైల్ యూనియన్ అధ్యక్షుడు జూలూరి. కిరణ్ మరియు యూనియన్ సభ్యులు హాజరయ్యారు.



## 'రైతు పండుగ' సంబరాలపై వీడియో కాన్ఫరెన్స్

వాయిస్ టుడే తొర్రూర్ నవంబర్ 30: మహబూబ్ నగర్ జిల్లా లో జరిగిన 'రైతు పండుగ' సంబరాలను శనివారం మండలంలోని మాటేడు గో గ్రామంలో రైతులు వీక్షించారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన డిజిటల్ తెరపై రైతు పండుగ సంబరాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల ప్రసంగాలను రైతులు వీక్షించారు.రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తున్నట్లు,రైతుబంధు తరహాలో ప్రజాధనం దుర్వినియోగం కాకుండా రైతు భరోసా కు పట్టిష్ట విధానాలను రూపొందిస్తుందని ముఖ్యమంత్రి తెలపడంతో మండల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, రూ. 7,625 కోట్ల రైతు భరోసా, ధాన్యానికి రూ. 500 బోనస్, రూ.10,444 కోట్ల ఉచిత విద్యుత్, రూ.1433 కోట్ల రైతు బీమా, రూ.95 కోట్ల పంట నష్టపరిహారం, రూ. 10,547 కోట్ల ధాన్యం కొనుగోళ్ళతో రైతుల జీవితాల్లో పండుగ తెచ్చామని సీఎం తెలపడంతో రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ. భాస్కర్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంచు సంతోష్,ఏఈఓలు భరత్ చంద్ర, వినయ్ వర్మ,మానస,ఆమని, ప్రవలిక, మడిపల్లి,మాటేడు,పత్తేపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి, మహేష్, ప్రభాకర్ రెడ్డి,రైతులు సెగ్యం సురేందర్,శ్రీధర్ రెడ్డి,వెంకటేశ్వర్లు,అశోక్, కె.యాకన్న, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన పోటీలకు కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థిని ఎగ్జిబిట్ ఎంపిక

వరంగల్ ( వాయిస్ టుడే ) నవంబర్ 30: పిల్లలలోని సైన్స్ పట్ల సృజనాత్మకతను వెలికితీయడానికి ప్రతి సంవత్సరము నిర్వహించే విద్యా వైజ్ఞానిక ప్రదర్శన సైన్స్ ఫెయిర్ ను ఈనెల 26 27 28 తేదీలలో నర్సంపేట లోని గల శివాని పబ్లిక్ స్కూల్లో నిర్వహించగా జిల్లా స్థాయిలో సుమారు నూట నలభై ఎనిమిది పాఠశాలలు ఈ సైన్స్ ఫెయిర్ పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా అండర్ రైల్వే గేట్ కరిమాబాద్ కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థిని సల్ల వినూత్న గైడ్ టీచరు మండల రమేష్ బాబు పర్యవేక్షణలో లైట్ పైపు అనే అంశాన్ని ప్రదర్శించడం జరిగింది, ప్రదర్శనను తిలకించినవారు విద్యార్థిని వినూత్న ను అభినందిస్తూ ప్రోత్సహించడం జరిగింది. ప్రదర్శనలలో ఆర్వత సాధించిన ఈ ఎగ్జిబిట్ ను రాష్ట్ర స్థాయి లో జరిగే వైజ్ఞానిక ప్రదర్శనకు నిర్వాహకులు ఎంపిక చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎగ్జిబిట్ ప్రదర్శించిన విద్యార్థిని ఉత్తమ ప్రదర్శన సర్టిఫికెట్ తో పాటు మెమెంటో ను జిల్లా డి. ఈ.ఓ. మామిడి జ్ఞానేశ్వర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి అభినందన కార్యక్రమంలో విద్యార్థిని అలాగే గైడ్ టీచర్లు రమేష్ బాబు ను సైన్స్ టీచర్ దివ్యాను పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి మరియు వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ అధ్యాపక బృందం అభినందించడం జరిగింది.

## మృతుడి కుటుంబానికి సహాయం చేసిన వస్కుల శ్రీను

వాయి కాజీపేట మండల కేంద్రంలోని 46 వ డివిజన్ రాంపూర్ గ్రామం కు చెందిన కీ.శే.మదాసి చేరాలు ఇటీవల మరణించగా మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ వరంగల్ నగర ఉపాధ్యక్షుడు వస్కుల శ్రీను ఆర్థిక సహాయం చేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. శనివారం మదాసి చేరాలు కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేసి కుటుంబానికి నేను ఉన్నానని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శలో 46 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల బిక్షపతి, మరగోని బిక్షపతి , మునిగాల సదానందం గౌడ్, సంద్ర కుమారస్వామి, సంద్ర భిక్షపతి, మునిగాల యాదగిరి, సొమరపు ప్రవీణ్, మునిగాల రాజు, సోమరపు దాస్, సంద్ర సందీప్, వస్కుల రాజు, బొజ్జ శ్రీను, నమిండ్ల రాజు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.








# కాకతీయ విశ్వవిద్యాలయంపై సీఎం ప్రత్యేక దృష్టి

**కాకతీయ యూనివర్శిటీ (కే.యూ) ప్రక్షాళనపై దృష్టి సారించాం**

**కే.యు భూముల విషయంలో నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ జరపాలి**

**తెలంగాణ ఉద్యమాల్లో కెసిఆర్ పాత్ర శూన్యం**

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ కాకతీయ యూనివర్శిటీ పై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేయాలని ఆకాంక్షిస్తున్నారని.. వచ్చే నెల 23తేదీన మళ్లీ సమీక్ష సమావేశం ఉంటుంది ఆరోజు అన్ని రకాల అంశాలపై పూర్తి నివేదికలతో సమావేశం చేసి భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కే.ఆర్ నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య తెలిపారు.శనివారం కాకతీయ విశ్వవిద్యాలయంలో కాకతీయ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రతాప్ రెడ్డి, రిజిస్టర్ మల్లారెడ్డి మరియు పాలక వర్గం ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి, మౌళిక సదుపాయాల కల్పన, విద్యార్థుల సుదీర్ఘ, సమకాలిక సమస్యల పరిష్కారంపై పరిపాలన భవన మందిరంలో ఎంపీ, ఎమ్మెల్యేలు సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం యూనివర్సిటీ గెస్ట్ హౌస్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మేము గెలిచిన తరువాత ఎమ్మెల్యేలం అందరం కలసికట్టుగా జిల్లాలో ప్రధానంగా ఉన్న గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్, ఎంజీఎం దవాఖాన, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రక్షాళనపై దృష్టి సారించడం జరిగిందన్నారు. అందులో భాగంగా యూనివర్సిటీ లో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించామని తెలిపారు.

యూనివర్సిటీ భూముల విషయంలో నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ జరపాలని.. చుట్టూ ప్రహరీ నిర్మాణం పై జరగల్సిన పనుల గురించి చర్చించడం జరిగిందన్నారు. సమూలన ప్రక్షాళన చేసి నూతన అధ్యయనానికి శ్రీకారం చుట్టేలా కొన్ని కీలక తీర్మానాలు, మహిళల డైనింగ్ హాల్ ,నూతన భవనాల నిర్మాణాలు తదితర అంశాలపై చర్చ జరిగిందన్నారు. అందరం కలిసి కట్టుగా వెళ్లి ముఖ్యమంత్రి దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కాకతీయ విశ్వవిద్యాలయానికి నిధులు మంజూరు చేయించుకుంటామని వారు తెలిపారు. ఎందరో మహనీయులకు మేధో శక్తిని అందించిన విద్యా దేవాలయం కాకతీయ విశ్వవిద్యాలయం అని, తెలంగాణ ఉద్యమాల్లో కెసిఆర్ పాత్ర శూన్యం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో మలిదశ తెలంగాణ ఉద్యమం తొలుత చేపట్టింది కాకతీయ విశ్వవిద్యాలయం నుంచే గత పాలకుల తమ రాజకీయ స్వలాభాల మనుగడ కోసం ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేసి మాజీమంత్రి మల్లారెడ్డి, పల్లా రాజేశ్వరరెడ్డి చేతుల్లో పెట్టారన్నారు. నాటి ఉద్యమంలో నీ వెంట నడిచిన కెయూ విద్యార్థులు ఈ రోజు ఒక్కరైనా ఉన్నారా? మీ పదేళ్ల కాలంలో ప్రజా ప్రతినిధులు కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి కోసం సమీక్ష నిర్వహించారా అని ప్రశ్నించారు. కాకతీయ విశ్వవిద్యాలయ అధికారులతో, అధ్యాపకులతో కనీస అవసరాలు మౌలిక వసతుల పై కూలంకషంగా చర్చించడం జరిగిందన్నారు. మరి ముఖ్యంగా విద్యార్థుల సమస్యలపై చర్చలు జరిగాయి. ఎంతో చరిత్ర, వనరులు కలిగిన కాకతీయ యూనివర్సిటీ ని అభివృద్ధి చేసే భాధ్యత మేము తీసుకున్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అనితా రెడ్డి,చిర్ర రాజు,సురేష్ లాల్,రమ,పుల్లూరు సుధాకర్,సుదర్శన్ మరియు కాకతీయ విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థల ప్రిన్సిపల్స్,డీన్ లు ,విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## యువ విద్యార్థుల్లో వ్యవస్థాపక ప్రోత్సాహమే బీవీఆర్ సైంట్ లక్ష్యం

**- బివిఆర్ సైంట్ సీఈవో డా. సుధాకర్ పొటుకుచ్చి**

హనుమకొండ ( వాయిస్ టుడే ) నవంబర్ 30: యువ విద్యార్థుల్లో వ్యవస్థాపక ప్రోత్సాహాన్ని నింపాలన్నదే బి.వి.ఆర్ సైంట్ లక్ష్యమని ఆ సంస్థ సీఈవో డాక్టర్ సుధాకర్ తెలిపారు. వ్యవస్థాపన వైపు అడుగులు వేసేలా యూవత ను ప్రోత్సహించేందుకు వరంగల్ నగరంలో ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని వారు చేపట్టారు. శనివారం హనుమకొండ జిల్లా మడికొండలోని ఐటి పార్కులో గల సైయేంట్ కార్యాలయంలో డాక్టర్ బి.వి.ఆర్ మోహన్ రెడ్డి స్కూల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రి షిప్(బివిఆర్ సైంట్) సహకారంతో విద్యార్థుల మాస్టర్ క్లాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. 25 పైగా ఇంజనీరింగ్ కళాశాల నుంచి సుమారు 120 మంది విద్యార్థులు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు సృజనాత్మకతతో సమస్యలు పరిష్కరించడానికి అవకాశాలను సృష్టించడానికి ఇంజనీరింగ్ ఒక ప్రక్రియ లాంటిదని అన్నారు. ఇది సాంకేతిక నైపుణ్యాలకు సంబంధించింది కాదని సమస్యల పరిష్కారానికి సరికొత్త ఆలోచనలతో ముందుకు వచ్చే ఒక పదునైన ఆలోచనకు దారి వేసేదని అన్నారు. ఈ తరం ఇంజనీర్లను సాంకేతికత, వ్యాపార మరియు సమాజంలో అగ్రగామిగా తయారు చేయవచ్చనే దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే బి.వి.ఆర్ సైంట్ ఫౌండేషన్ ద్వారా పలు దాతృత్వ సేవలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడానికి సహాయపడుతున్నట్లు తెలిపారు. ఈ ఫౌండేషన్ చొరవతో గ్రామీణ మరియు పట్టణ నిరుద్యోగ మహిళలకు సాధికారత కల్పించడానికి కృషి చేస్తున్నట్లు సంస్థ సి.ఈ. ఓ డాక్టర్ సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బివిఆర్ సైంట్ సంస్థ ప్రతినిధులు, సెయేంట్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చదువు ఆరోగ్యంతో పాటు బాల బాలికల భద్రత ముఖ్యం

**బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులు అరికట్టాలి: ఎంపీ కావ్య**



హనుమకొండ, వాయిస్ టుడే: బాలలు అందరికీ చదువు, ఆరోగ్యంతో పాటు బాల బాలికల భద్రత ముఖ్యమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హన్మకొండ బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం (మిషన్ వాత్సల్య) ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య లతో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పిల్లలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. ముఖ్యంగా బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులు అరికట్టాలని ఎంపీ తెలిపారు. బాలికలు ఏవైనా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే తల్లిదండ్రులకు గాని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కి కాల్ చేసి చెప్పాలని సూచించారు. మన బాల్యం ఎంత హ్యాపీగా ఉంటుందో జీవితం అంతే హ్యాపీగా ఉంటుందని అన్నారు. పిల్లలు ఒక నిర్ణిత లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికి అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. కేవలం చదువు పైన మాత్రమే దృష్టి పెట్టాలని, సోషల్ మీడియా, స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రతీ ఒక్కరూ సమాజంలో మంచి పౌరులుగా పేరు తెచ్చుకోవాలని ఎంపీ డాక్టర్ కావ్య అన్నారు. అనంతరం చెస్ గ్రాండ్ మాస్టర్ ప్రపంచ 2వ ర్యాంక్, ఇండియా 1వ ర్యాంకర్ ఏరిగైసి అర్జున్ ను కలెక్టర్ ప్రావీణ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ.వి. శ్రీనివాస్, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, విద్యార్థులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. శనివారం కలెక్టరేట్ లో జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్ జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి లతో కలిసి కలెక్టర్ అధికారులతో డిసెంబర్ 1 నుండి 9వ తేది వరకు ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన విజయోత్సవాలలో ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేస్తూ ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన తేదీల్లో ప్రణాళికాబద్ధంగా వారి శాఖల ద్వారా కార్యక్రమాలను నిర్వహించి రోజువారీ నివేదికల డాక్యుమెంటరి సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలను, జంక్షన్లను విద్యుద్ధీకరించాలని అన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

డిసెంబర్ 1 న తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంవత్సరంలో సాధించిన లక్ష్యాలపై విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక, ఉన్నత, ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయిల్లో వకృత్వా, వ్యాసరచన పోటీలు , క్రీడల శాఖ ద్వారా 2కె రన్ నిర్వహించాలని అన్నారు. డిసెంబర్ 2న ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, డిసెంబర్ 3న జిల్లాలోని జిడబ్ల్యూ ఎంసీ, నర్సంపేట, వర్ధన్నపేట, మునిసిపాలిటీ లలో అర్బన్ డే ఘనంగా నిర్వహిస్తూ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం, ఆరోగ్య శిబిరాలు, గార్బేజ్ వల్నేరబుల్ పాయింట్స్ వద్ద రంగోలి, కార్మికులకు పిపిఈ కిట్లు అందజేయాలని, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 4న అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం, పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ వాక్ నిర్వహించాలని అన్నారు. డిసెంబర్ 5న ఇందిరా మహిళ శక్తి కాంటీన్ లను ప్రారంభించాలని, మహిళా సంఘాలలో చర్చ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 6న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం, 244 సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన ఉంటుందని ఆమె అన్నారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు హైదరాబాదులో ఘనంగా వేడుకలు జరుగుతాయని అన్నారు. ఈ సమావేశంలో డీఈఓ జ్ఞానేశ్వర్, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డిపిఓ కల్పనా, డి వై ఎస్ ఓ సత్య వాణి, అదనపు కమిషనర్ జోనా, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 1 డిసెంబరు 2024

# నీతి నిజాయితీలతో విధులను నిర్వర్తించాలి

## పోలీస్ కమిషనర్ శ్రీనివాస్



పెద్దపల్లి జిల్లా: నవంబర్ .30 (వాయిస్ టుడే) గోదావరిఖని: 904. మంది.నూతన కానిస్టేబుల్ లకు నియామక ఉత్తర్వులు అందజేత. రామగుండం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ... రామగుండము పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 392 మంది ఇందులో 236 మంది సివిల్ కానిస్టేబుళ్ళు, అందులో 83 మంది సివిల్ మహిళా కానిస్టేబుళ్ళు, 156 మంది ఆర్మడ్ కానిస్టేబుళ్ళు, అందులో 37 మంది ఆర్మడ్ మహిళా కానిస్టేబుళ్ళు, వివిద పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని ఈ రోజు కమీషనరేట్ కు రావడం జరిగిందని ఈ రోజు నుండి కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని దిశానిర్దేశం చేశారు. విధి నిర్వహణలో కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యమివ్వాలన్నారు. పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిని ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురికా కుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు ఆదరిస్తారన్నారు. పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. పోలీసు శాఖ అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని అంకిత భావంతో సేవలుంది స్త వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ పోలీసులకు మంచి గుర్తింపు ఉన్నదని, చట్టబద్ధమైన పౌరులుగా మీ సేవలను చూసి సమాజం గౌరవించేలా ఉండాలన్నారు. ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ ,నిబద్దత తో పనిచేసి పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని, కమీషనరేట్ కు, తెలంగాణ పోలీస్ కు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎ ఆర్ ఏసీపీ సుందర్ రావు, ఎట అశోక్ కుమార్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, శ్రీనివాస్, సూపరిండెంట్ల ఇంద్ర సేనా రెడ్డి, మనోజ్ కుమార్,సంధ్య, ఇన్స్పెక్టర్ లు, ఆర్ ఎస్ ఐ లు పాల్గొన్నారు.



## బీసీ కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం

ఖమ్మం బ్యూరో, నవంబర్ 30 (వాయిస్ టుడే ) : మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ ఖాసిం తో కలసి తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ని, హైదారాబాద్ లోని వారి ప్రధాన కార్యాలయము లో కలిసారు. ముస్లిం కమ్యూనిటీ యొక్క దామాషా జనాభాతో సమానంగా స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించడం కోసం వినతి పత్రం అందించారు. రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, మేము మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎన్ జిఓ), తరువాతి ఎన్నికలలో స్థానిక సంస్థల్లో ముస్లిం కమ్యూనిటీ యొక్క దామాషా జనాభాతో సమానంగా రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల్లో దామాషా జనాభాతో సమానంగా రాజకీయ రిజర్వేషన్లు కల్పించే వరకు, మేము కూడా విశ్వసిస్తున్న సంబంధిత నివేదికల ఆధారంగా, గౌరవనీయమైన జస్టిస్ సచార్ కమిటీ, సుధీర్ కమీషన్ ముస్లిం సమాజ వెనుకబాటుతనాన్ని వెల్లడించాయని మేము దృష్టికి తీసుకు వస్తున్నామని అన్నారు. ముస్లిం సమాజం, తదుపరి ఎన్నికలలో, ముస్లిం సమాజం వెనుకబాటుకు గురి కాకూడదని, స్థానిక సంస్థల్లో దామాషా జనాభాతో సమానంగా రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని అణగారిన ముస్లిం సమాజానికి సామాజిక న్యాయం చేయాలని వినతి పత్రం లో తెలిపారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ఎంపీజె వినతి పత్రం స్వీకరించి, సానుకూలంగా స్పందించారు.

## సాయి తేజ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ఎంపీ వద్దిరాజు



ఖమ్మం బ్యూరో, నవంబర్ 30 (వాయిస్ టుడే): ఖమ్మం రాపర్తి నగర్ నివాసి నూకారపు నాగేశ్వరరావు కుమారుడు సాయితేజ అమెరికాలో హత్యకు గురికావడం పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఖమ్మం రూరల్ మండలం రామన్నపేటకు చెందిన, రాపర్తి నగర్ నివాసి కాంట్రాక్టర్ నాగేశ్వరరావు కొడుకు సాయితేజ ఉన్నత విద్యనభ్యసించేందుకు ఇటీవల అమెరికా వెళ్లారు.ఏంఏస్ చదువుతూ ఒక డిపార్టుమెంటల్ స్టోర్ లో పార్ట్ టైం జాబ్ చేస్తున్న ఆయన్ను దుండగులు కాల్చి చంపడం తీవ్ర బాధాకరమని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఉజ్వల భవిష్యత్ ఉన్న సాయితేజను కాల్చి చంపిన దుండగులను కఠిన శిక్షించాలని, ఇకముందు ఇటువంటివి చోటు చేసుకోకుండా అమెరికా ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవాలని,తక్షణ చర్యలు చేపట్టవలసిన అవసరం ఉందన్నారు.సాయితేజ తండ్రి నాగేశ్వరరావు,ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ వద్దిరాజు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## మౌలానా అబుల్ కలాం ఆజాద్ వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం

కరీంనగర్ నవంబర్ 30(వాయిస్ టుడే) నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ అహ్మద్ అలీ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవిత చరిత్రపై నగరంలోని పలు పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలుగా గుర్తించిన వారికి , కరీంనగర్ అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి , పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. ఎ. మోసీన్ చేతుల మీదుగాకొందరు విద్యార్థులకు మెడల్స్ మొదటి రెండు మూడు బహుమతులు ఉర్దూ లాంగ్వేజ్ లో ఇంగ్లీష్ లాంగ్వేజ్ లో బహుమతులు ప్రధానం చేసినారు. అబ్దుల్ రెహమాన్, ఇమ్రాన్, సర్వర్, హాజీ, జమీల్, అక్రం, వసీం,రెహనా సిరాజ్ ,పాష పాల్గొన్నారు

## ఫుట్ పాత్‌పై జీవనం సాగిస్తున్న పేదలకు దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : కొత్తగూడెం పట్టణంలో అనాథలకు కిరణ్ మెగా ఈవెంట్స్ ఆర్గనైజర్ గండికోట కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో 150 దుప్పట్లు, 50 స్వెటర్లు ఉచితంగా పంపిణీ చేశారు. బస్టాండ్, రైల్వేస్టేషన్ తో పాటు ఫుట్ పాత్ లపై జీవనం సాగిస్తున్న పేదలకు దుప్పట్లు అందించారు. చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్భాగ్య పేదలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో వీటిని అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చదలవాడ సూరి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు పాల్గొన్నారు.






## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యా సంస్థల బంద్

### ఫుడ్ పాయిజన్‌కు గురైన విద్యార్థులకు మరణించిన విద్యార్థులకు తగిన న్యాయం చేయాలి

వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం)నవంబర్ 30: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏ ఐ ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్ మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ హాస్టల్లో నాణ్యమైన భోజనం లేకపోవడం మరియు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కలుషిత ఆహారాన్ని తినడం వల్ల అనేక మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గురై పదుల సంఖ్యలో విద్యార్థులు మరణించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని ఆయన విమర్శించారు.ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత లేకపోవడం వల్ల అదే విధంగా సాంఘిక సంక్షేమ పాఠశాలలు కళాశాలలు హాస్టల్లో సరైన వసతులు లేక ఆరుబయటే వండుతుంటే ఆహారం కలుస్తాం అవుతుందని వెంటనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హాస్టల్లో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన భోజనాన్ని అందించి విద్యార్థుల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని తెలిపారు.ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని ఫుడ్ పాయిజన్ కు గురై మరణించిన విద్యార్థులకు వారి కుటుంబాలకు న్యాయం చేసి ప్రభుత్వ పాఠశాలలు హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ బందులో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాలలను మరియు గ్రామాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా బంద్ నిర్వహించామని తెలియజేశారు.ఈ బంధు కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 2,37,389 మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణీ

### జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



కొవ్వూరు, నవంబర్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి) తూర్పు గోదావరి జిల్లా పరిధిలో 17 కేటగిరి ల కింద 2,37,389 మందికి 101 కోట్ల 63 లక్షల 33 వేల రూపాయల ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ జరిగినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. శనివారం ఉదయం కొవ్వూరు మండలం తొగుమ్మి గ్రామంలో ఆర్డీవో రాణి సుస్మిత తో కలిసి ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కలెక్టరు పాల్గొన్నారు.డిసెంబర్ 1 వ తేదీ ఆదివారం ప్రభుత్వ సెలవు దినం నేపథ్యంలో నవంబర్ 30 వ తేదీ శనివారం ఉదయం పెన్షన్ లు ఇంటి వద్దనే అందజేసినట్లు చెప్పారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 18 రూరల్ మండలాల్లో, 3 పట్టణ ప్రాంతాల్లో 9041 క్లస్టర్స్ పరిధిలో 5128 మంది సిబ్బందిచే ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తొగుమ్మీ గ్రామంలో దివ్యాంగులైన తల్లి కొడుకులకు తామరపల్లి నూకరత్నం, తామరపల్లి సంతోష్ లు ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు చొప్పున పెన్షన్ పంపిణీ చేసినట్లు చెప్పారు. అనుకోని కారణాల వలన పెన్షన్ తీసుకోని పింఛనుదారులకు మూడు నెలల వరకు పెన్షన్ బకాయిలు చెల్లించబడతాయని పేర్కొన్నారు. పింఛనుదారులు 3 నెలలు నిరంతరంగా పింఛను తీసుకోని వారిని శాశ్వత వలసగా పరిగణించి వారి పెన్షన్ నిలిపివేయబడుతుందని, అభ్యర్ధనను తేదీ నుండి 3 నెలల లోగా ఎలాంటి బకాయిలు లేకుండా రోల్‌బ్యాక్ పింఛను విడుదల చేస్తామని కలెక్టర్ తెలిపారు. కుటుంబ పోషణ కోసం ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పొందే పెన్షనర్ మరణిస్తే జీవిత భాగస్వామి పెన్షన్ ప్రామాణిక ఆపరేటింగ్ విధానం లో పెన్షన్ మంజూరు చేయటం జరుగుతుందన్నారు. ఉదయం 11 గంటలకి జిల్లా లో 237389 మంది పెన్షన్ దారులకు గాను 215424 (90.75 శాతం) ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ పూర్తి చేసి నట్లు తెలిపారు.ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, కొవ్వూరు మండలం, అర్బన్ ప్రాంతంలో 536 క్లస్టర్ ఏరియాలో 265 మంది సిబ్బంది ద్వారా 14,048 మందికి పింఛన్లు పంపిణి చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, కొవ్వూరు ఎంపిడివో కాశీ సుశీల, పంచాయతీ సెక్రెటరీ ఉయ్యాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కల్లాలోని ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు డిమాండ్



భీమడోలు, నవంబర్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి) ఫెంగల్ తుఫాన్ వల్ల వర్షం పడి అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని, కల్లాల్లోని ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కట్టా భాస్కరరావు, కె.శ్రీనివాస్ కోరారు. శనివారం భీమడోలు మండలంలోని భీమడోలు, పొలసానిపల్లి గ్రామాలలో పర్యటించి కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు. తుఫాన్ వలన అన్నదాతలు ఎదుర్కొంటున్న సమస్యలను రైతులను, కౌలు రైతులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కట్టా భాస్కరరావు, కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అధికారులు, ప్రజాప్రతినిధులు చెబుతున్నా ఆచరణలో ఇంకా రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఒక వైపు తుఫాను హెచ్చరికలు ఉన్నా యుద్ధ ప్రాతిపదికన కల్లాల్లోని ధాన్యాన్ని మిల్లులకు తరలించే చర్యలు పూర్తిస్థాయిలో తీసుకోలేదన్నారు. సరిపడ గోనె సంచులు అందుబాటులో లేవని, చినిగిన గోనె సంచులు ఇస్తున్నట్లుగా రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. వాహనాలు ఏర్పాటులో ఆలస్యం జరుగుతుందన్నారు. కొన్నిచోట్ల ధాన్యం తడిచిపోవడం వలన మరలా ఆరబెట్టుకోవడానికి సమయం పడుతుందని చెప్పారు. దీనివలన ఖర్చులు పెరిగి నష్టపోతున్నామని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. ప్రభుత్వం వైపు నుండి సబ్సిడీ బరకాలు అందడం లేదన్నారు. 25 శాతం తేమ ఉన్నా ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వ ఇచ్చిన ఆదేశాలు ఇంకా రైతులకు పూర్తిగా చేరలేదన్నారు.ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.రాజు,ఎ.శ్రీను, గంటా రాజు ఇంకా పలువురు రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయురాలును సన్మానించిన" ఎం.పీ.డీ.వో

కామారెడ్డి వాయిస్ టుడే నవంబర్ 30 : కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ కార్యాలయంలో,బిబిపేట బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు మేఘవర్ణ, శాలువాతో ఘనంగా సన్మానించారు. సమాజంలోని, నిరుపేదలకు చేస్తున్న నిస్వార్థ సేవలకు గుర్తింపుగా, సన్మానించడం జరిగిందని అన్నారు. ఎంపీడీవో. పూర్ణ చంద్రోదయ కుమార్. మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు సమాజానికి నిస్వార్థచేయాలని, అనాధలకు, పేదలకు, సహాయం చేయడం అభినందించ దగ్గ విషయమన్నారు. ఆర్టిఐ. మండల అధ్యక్షులు నాంపల్లి. మాట్లాడుతూ, బీదలు అనాథలు దేవుళ్ల లాంటి వారు అని అన్నారు. వారికి సేవ చేస్తే దేవునికి చేసినట్లే అని గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో, ఈ. ఓ. రమేష్. హెచ్ఎం. రామేశ్వర్ రెడ్డి. ఉపాధ్యాయురాలు, మేఘ వర్ణ. ఆర్.టి.ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు. నాంపల్లి.పండ్ల హనుమంతు. జిపి కారోబార్ సిద్ధిరాములు పాల్గొన్నారు.

## అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డిసెంబర్ 8న సైన్స్ టాలెంట్ టెస్ట్



మిర్యాలగూడ ( వాయిస్ టుడే) నవంబర్ 30: అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డిసెంబర్ 8న సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించ నున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా కేతనపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 8, 9, 10వ తరగతి విద్యార్థులకు మాథ్స్ ఫిజిక్స్ కెమిస్ట్రీ విభాగాలలో ఒక్కో సబ్జెక్టుకు 20 మార్కుల చొప్పున మొత్తం 60 మార్కులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి కలిగిన విద్యార్థులు డిసెంబర్ 7వ తేదీ సాయంత్రం 5గంటల లోపు మిర్యాలగూడలోని లోటస్ హై స్కూల్ ఫ్లైఓవర్ పక్కన పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. డిసెంబర్ 8న ఉదయం 10 గంటల నుండి 11:30 గంటల వరకు లోటస్ పాఠశాలలో సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని, గెలుపొందిన విద్యార్థులకు డిసెంబర్ 13న అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే వర్ధంతి సభలో ప్రముఖుల చేత బహుమతి ప్రధానం ఉంటుందని తెలిపారు. వివరాలకు కందుకూరి సుదర్శన్ సెల్ నెంబర్ 9848239275 ను సంప్రదించవచ్చని తెలిపారు.

# పాలకులపై తిరుగు బాటు చేయడం కోసం తుడుందెబ్బ ఉద్యమంను బలోపేతం చేద్దాం

## మహాసభలో వక్తల పిలుపు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 30: షెడ్యూల్ ప్రాంతాల్లో గిర్జనేతర ల వలస ల వల్ల ఆదివాసీల హక్కులకు విఘాతం కల్గుతుందని ఏజెన్సీ ప్రాంతం లో అక్రమ కట్టడాలు,విపరీతంగా జరుగుతున్నాయి, జి ఓ 24ను చట్టం చేసి 29 శాఖలలో ఉద్యోగాలు ఆదివాసీలకు ఇవ్వాలని ఆదివాసి మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను నిరోధించడం లో ప్రభుత్వం చొరవ చూపక పోవడం విచారంగా ఉందని,వనరుల దోపిడీ జరుగుతున్న ఆదివాసీ చట్టాలను అమలు చేసి కాపాడాల్సిన ప్రభుత్వం ఎక్కడ చిత్తశుద్ధి చూపడం లేదని ఐటీడీఏ లు నిర్వీర్యం చేసిన పాలకుల పై అందుకే ఆదివాసీలు ఉధృతం హక్కులు,చట్టాలను అమలు చేసే దిశగా ఆదివాసీ ప్రజా పోరాటాలు ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నిర్వహించి ఉద్యమం ను బలోపేతం చేసి ప్రభుత్వం పై తిరుగుబాటు చేసేందుకు సన్నద్ధం కావాలని రాష్ట్ర కన్వీనర్ బుర్స పోచయ్య, కో కన్వీనర్స్ సిద్దబోయిన లక్ష్మీ నారాయణ,గోడం గణేష్ లు పిలుపునిచ్చారు జిల్లా కన్వీనర్ సనప కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగి మహాసభ కార్యక్రమం లో ముందుగా తుడందెబ్బ నాయకుడు ఉయిక సంజీవ్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఉయిక అబ్బయ్య అకాల మరణం కు మౌనం పాటించి సమావేశం ను నిర్వహించడం జరిగింది ఈ మహా సభ లో రాష్ట్ర నాయకత్వం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ ల పైన వలస వాదులు కొనసాగిస్తున్న ధమనకాండ ను ఎదురుకుంటూ ఆదివాసీ సమాజ పరిరక్షణ కోసం నిరంతరం ఉద్యమాలను క్షేత్ర స్థాయిలో నిర్మాణత్మకంగా కార్యాచరణ ను చేయడం జరుగుతుందని భారత రాజ్యాంగ%శీ% లోని ఆదివాసీలకు బకల్పించబడిన 1/70, పేసా,అటవీ హక్కుల చట్టం ను ఖచ్చితంగా అమలు చేసే దిశగా ఎస్టి జాబితానుండి తొలగింపు ఏజెన్సీ లో కి వలస విధానం ను అరికట్టాలి,జి ఓ ఎం ఎస్ నంబర్ 3ను చట్టం చేసి ఏజెన్సీ లో 100% ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలకే ఇవ్వాలని డిమాండ్స్ తో పోరాటాలనుఉధృతం చేయాలనీ ఆదివాసీ ల ఓట్లతో ప్రజా ప్రతినిధులు గా చలామణి అవుతూ ఆదివాసీలకు ఎలాంటి న్యాయం చేయడానికి ఆలోచన చేయక పోవడం విచారకరంగా ఉందని అందుకే రాష్ట్ర వ్యాప్తంగా తుడుందెబ్బ ఉద్యమం ద్వారా ప్రతిఘటనా చేయాలనీ పిలుపునిచ్చారు ఆగబోయిన రవి ఈసం నర్సింగ రావు,గుర్రాల రవీందర్,మహిళా సంఘం రాష్ట్ర కో కన్వీనర్ అట్టం సుభద్ర,సిద్దబోయిన సంజీవ్,దారబోయిన రమేష్ లు ఉమ్మడి ఖమ్మం జిల్లా కో కన్వీనర్ లు కల్తీ రాంప్రసాద్,పాయం లక్ష్మి నర్సు బాడీశ మోహనరావు,తాటి లక్ష్మణ్ వర్స నర్సింహా రావు,కోరం కృష్ణ,మడవి నాగేంద్ర బాబు,ఊకే రామకృష్ణ,తెల్లం సురేష్,ఈసాల వెంకటేశ్వర్లు,కట్రం స్వామి పాయం దుర్గారావు,ఈసం భాస్కర్,సున్నం శోభన్,పూనెం శారద,వర్స రామస్వామి కుర్సం కుమార్,లు పాల్గొన్నారు.



## బిజెపి ఓబీసీ మోర్చా వర్క్ షాప్ విజయవంతం : గర్నేపల్లి కృష్ణమూర్తి

వాయిస్ టుడే నవంబర్ 30( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ): సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శనివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో బిజెపి ఓబీసీ వర్క్ షాప్, సిద్దిపేట జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి గర్నేపల్లి కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ ఓ బి సి రాష్ట్ర అధ్యక్షుడు గంధ మల్ల ఆనంద్ గౌడ్, మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని మోడీ నాయకత్వంలో భారతదేశం అగ్రగామిగా రూపొందుతుందని బిజెపి సభ్యత్వ నమోదు అన్ని పార్టీలకంటే భిన్నంగా ఉంటుందని అత్యధిక సభ్యత్వనమోదు బిజెపికే దక్కుతుందని , రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపొందడానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలని, సూచించారు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పాలనలో వైఫల్యం చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వెంకటరమణ, గజ్వేల్ పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షుడు మనోహర్ యాదవ్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బైరి శంకర్, రాగుల కిరణ్ కుమార్ గౌడ్, సతీష్ గౌడ్, రమేష్ గౌడ్, రవి కురుమ, నాగు ముదిరాజ్, పంజాల అశోక్ గౌడ్, నాయిని సందీప్, అయిల మహేందర్, భాగ్యమ్మ, మమత, బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 300 మంది అంగన్వాడీలకు ఒకే ఒక వాష్ రూమా

**తగిన షెల్టర్ లేక చెట్ల కింద నేల పైనే సమావేశాలు**

**తగిన సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం**

**తగిన సదుపాయాలు కల్పించాలని**
**లేనిపక్షంలో అంగన్వాడి కార్యకర్తలతో ఆందోళన చేపడుతాం**

**షాద్నగర్ బీఎస్పీ నేత రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్ డిమాండ్**

వాయిస్ టుడే /నవంబర్ 30/షాద్ నగర్ : షాద్నగర్ నియోజకవర్గం లో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు జన కళ్యాణ్ దివాస్ పర్యటన సందర్భంలో ఫరుక్ నగర్ మండల పరిధిలోని అంగన్వాడీల సమావేశం చెట్ల కిందనే నేలపై కూర్చొని అవస్థను , గమనించిన బిఎస్పి షాద్నగర్ నాయకులు రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్ మరియు షాద్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు సొంటె శ్రీనివాస్ మరియు బిఎస్పి టీం అక్కడున్న సూపర్వైజర్లతో మరియు అంగన్వాడీ కార్యకర్తలతో మాట్లాడి విషయం ఆరా తీయగా ప్రభుత్వం మాకు షెల్టర్ కల్పించడం లేదని డివిజన్ సమావేశాలు జరిగినప్పుడు అంగన్వాడీలు దాదాపుగా 300 నుంచి 400 మంది అంగన్వాడి టీచర్లు హాజరవుతారని , వారందరికీ ఒకే వాష్ రూమ్ ఉండి అరకొర సౌకర్యాలతో కార్యక్రమాలు జరుపుతూ ఇబ్బందులకు గురవుతున్నారని, గోడు వెళ్ళబోసుకోగ భారత రాజ్యాంగంలో జీవించే హక్కులు భాగమైన సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం, గత టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమయ్యాయని, సంబంధిత జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారులు, మరియు స్థానిక ఎమ్మెల్యే ఈ విషయంపై తక్షణమే స్పందించి వారికి తగిన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో అంగన్వాడీ కార్యకర్తలతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ అసెంబ్లీ కోశాధికారి గాదెపాక మోజస్ ఫరూక్నగర్ మండల అధ్యక్షులు శివగల ఆంజనేయులు, షాద్నగర్ మున్సిపాలిటీ అధ్యక్షులు నేరేటి రాజు, ఫరూక్నగర్ ఉపాధ్యక్షులు కోస్గి రాజు, సీనియర్ నాయకులు గుండేటి నర్సింలు తదితరులు పాల్గొన్నారు?.

## ఎండిఎం నిర్వాహకులు పరిశుభ్రతను పాటించాలి: ఎం ఈ వో రమా



భద్రాచలం, నవంబర్ 30 ( వాయిస్ టు డే ). పాఠశాలల్లో. విద్యార్థులకు వడ్డించే మధ్యహ్నం భోజనం లో పరిశుభ్రత ను పాటించాలని మండల విద్యాశాఖాధికారినీ రమా అన్నారు. భద్రాచలం మండలంలో మధ్యాహ్నం భోజనం వంటని నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథక ఏజెన్సీ వారితో మండల విద్యాశాఖాధికారినీ రమా శనివారం సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ స్థానిక బాలికొన్నత పాఠశాల లో జరిగిన ఈ సమావేశంలో రమా మాట్లాడుతూ వంట ఏజెన్సీ వారు వంట చేసే ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. నాణ్యత కలిగిన ఐఎస్ఐ మార్కు ఉన్న ఆహార పదార్థాలనే ఉపయోగించాలని సూచించారు. పూర్తిగా ఉడికించిన ఆహారాన్ని విద్యార్థులకు సరఫరా చేయాలని తెలిపారు. శుభ్రమైన మంచి నీటిని వంటకు ఉపయోగించాలని అన్నారు. వంట చేసే బియ్యాన్ని ముందుగానే శుభ్రపరచుకొని మంచి నీటితో రెండు, మూడుసార్లు కడిగి వండాలని సూచించారు. వంట చేసే వ్యక్తులు అప్రాన్, తలకు టోపీ, గ్లౌజెస్ కూడా వాడాలని సూచించారు. వారానికి మూడు రోజులు సరఫరా చేసే కోడిగుడ్లు కూడా నాణ్యత వున్నవే ఉపయోగించాలని సూచించారు. కూరగాయలు కూడా ఏ రోజుకు ఆ రోజు పరిశుభ్రమైన వాడాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఇప్పటివరకు చక్కగా నిర్వహిస్తున్న ఏజెన్సీ వారు మరిన్ని జాగ్రత్తలు తీసుకొని పోషకాలతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందజేయడం కోసం కృషి చేయాలని తెలిపారు.

## రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం తక్షణం మిల్లులకు తరలించాలి

**పౌర సరఫరాల జిల్లా మేనేజర్ టి రాధిక రైతులకు విజ్ఞప్తి..**



నిడదవోలు, నవంబర్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి) తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రోడ్లపై ఆరబెట్టిన ధాన్యాన్ని మిల్లులకు తక్షణం తరలించాలని పౌర సరఫరాల జిల్లా మేనేజర్ టి రాధిక విజ్ఞప్తి చేశారు. పెరవలి , ఉండ్రాజవరం మండలాల పరిధిలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శనివారం పర్యటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేపట్టిందని చెప్పారు. ఈ నేపథ్యంలో రైతులకి ప్రయోజనం చేకూర్చే విధంగా 2024-25 ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. క్వింటాల్ ధాన్యం కొనుగోలు చేసేందుకు కామన్ వెరైటీ కి 2300 రూపాయలు , ఏ గ్రేడ్ వెరైటీ కి 2320 రూపాయలు కనీస మద్దతు ధర కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 221 రైతూ సేవా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రాంతాల వారీగా రైతులు కోతలు కొస్తున్న ప్రాంతాలలో కొనుగులు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతోంది అని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 202 కోనుగోలు కేంద్రాల ద్వారా 19,916 మంది రైతుల నుంచి 28,727 ఎఫ్ టి వో ల ద్వారా 1,57,700 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. దీనికోసం రైతులకి చెల్లించాల్సిన 362 కోట్ల 74 లక్షలకు గాను 300 కోట్ల 64 లక్షలు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం వాతావరణ కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో కోతలు పూర్తి అయి బహిరంగంగా ఉంచిన, రహదారులపై ఆరబెట్టిన ధాన్యం ను మిల్లులకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. రైతులకి కనీస మద్దతు ధర కల్పించే దిశలో జిల్లా యంత్రాంగం తరపున అన్ని విధాలుగా చర్యలు తీసుకోనున్నట్లు ఆమె పేర్కొన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా జిల్లా కంట్రోల్ రూం 8309487151 కు గానీ, టోల్ ఫ్రీ 1967 కు గానీ ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. పర్యటన లో ఇండ్రాజవరం తహసిల్దార్ పి ఎన్ డి ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలూరులో గురజాడకు ఘన నివాళి

ఏలూరు, నవంబర్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి) కవి,సంస్కర్త గురజాడ అప్పారావు 19వ వర్ధంతి పురస్కరించుకొని ఏలూరు పరిసర ప్రాంతాల్లో స్కూల్స్, కాలేజీల్లో సామూహిక ఆలాపన, సభలు నిర్వహించారు. హేలాపురి బాలోత్సవం, ఏ వి ఆర్ విజ్ఞాన కేంద్రం కేంద్రం, భారత్ బచావో, బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంయుక్త పిలుపుమేరకు గురజాడ 109 వ వర్ధంతి సందర్భంగా స్కూల్స్ ,కాలేజీలలో ప్రేయర్లలో క్లాస్ రూముల్లో ప్రత్యేక సభల ద్వారా గురజాడ అప్పారావు కి నివాళులర్పించారు. నారాయణ హై స్కూల్, శ్రీకృష్ణదేవరాయ హై స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏ ఆర్ డి జి కే హైస్కూల్ ల లో గురజాడ అప్పారావు కి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏ వి ఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు, తెలుగు టీచర్ రమ్య, బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు దేవరకొండ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ హరిబాబు, దేవరకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెడ్మాస్టరు టీచర్లకు యాదాద్రి బాలోత్సవం ఐదో పిల్లలకు సంబరాలు పొస్టరు బ్రోచర్లను అందజేశారు.



## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించాలి

**ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బట్ట వెంకట్ రాములు**

కామరెడ్డి వాయిస్ టుడే నవంబర్ 30: వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ మొదటినుండి మోసాల చరిత్ర ఎస్సీ వర్గీకరణ విస్మరిస్తే ప్రభుత్వం పతనం కాయం దోమకొండ బి పెట్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బట్ట వెంకట్ రాములు మాట్లాడుతూ దోమకొండ గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల నాయకులు ప్రవీణ్ అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దోమకొండ బి పేట మండలం ఇన్చార్జి బట్ట వెంకట్ రాములు హాజరై మాట్లాడడం జరిగింది. దేశాన్ని అనేక ఏళ్లగా పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించకుండా సామాజిక న్యాయాన్ని తూట్లు పొడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలన్న మాటకు కట్టుబడి సీఎం వెంటనే అమలు చేయాల్సిన బాధ్యత ఆయనపై ఉన్నదని పేర్కొన్నారు అదేవిధంగా వికలాంగుల జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశం గారు కామారెడ్డికి రేపు 10 గంటలకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు వస్తున్నారని వికలాంగులు కామారెడ్డికి తరలిరావాలని పిలుపునిస్తున్నాం సుజాత. సూర్యవంశం గారు సమావేశం ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దోమకొండ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు భువనేశ్వర్. రాహుల్. నితిన్ పాల్గొన్నారు.



## రైతు పండుగ సభకు మక్తల్ రైతుల ప్రభంజనం

**వేలాది సంఖ్యలో తరలిన రైతన్నలు**

**వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**

మక్తల్ నవంబర్ 30 వాయిస్ టుడే ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఎడాది పూర్తికావస్తున్న సందర్భంలో పాలమూరు జిల్లా కేంద్రంలో రైతు పండుగ సభకు పెద్ద ఎత్తున మక్తల్ నియోజవర్గం నుంచి రైతన్నలు తరలివెల్లగా నియోజవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి వాహనాలను ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి కేవలం ఒక్క ఏడాదిలోనే రైతుల సంక్షేమం కోసం 54 వేల 280 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు ఇందులో రెండు లక్షల రుణమాఫీ కింద దాదాపు 22 లక్షల మందికి పైగా రైతులకు 18 వేల కోట్లు వారి ఖాతాలో జమ చేసామని అన్నారు. దీంతోపాటు ఉచిత విద్యుత్ పెట్టుబడి సాయం రైతు బీమా, పంట నష్టం కింద ఎకరానికి 10000 ఆర్థిక సాయం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ఇతర వ్యవసాయ సబ్సిడీల రూపంలో కేవలం ఏడాదిలోనే 54,000 కోట్లకు పైగా ఖర్చు చేశామని ఇంత భారీ స్థాయిలో గతంలో ఏ ప్రభుత్వము ఖర్చు చేయలేదని అన్నారు రైతన్నల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని చెప్పారు, రైతు పండుగ సభకు తరలిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతన్నలు తదితరులు ఉన్నారు.



## 30 అడుగుల భారీ శివలింగం వేసిన రామకోటి రామరాజు సన్మానించిన

**మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, చైర్మన్ రాజమౌళి**

**రామకోటి రామరాజు భక్తి కళానైపుణ్య అమోఘం**

వాయిస్ టుడే నవంబర్ 30( సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి) కార్తీకమాసం చివరిరోజు సందర్భంగా రామాలయంలో వాసవి యూత్ ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 30 అడుగుల భారీ శివ లింగాన్ని అత్య అద్భుతంగా చిత్రించిన శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి రామరాజును మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి దేవాలయంలో శాలువాకప్పి ఘనంగా సన్మానించి అనంతరం 30 అడుగుల శివలింగాన్ని తిలకించి రామకోటి రామరాజు కళా నైపుణ్యం అమోఘం అని కొనియాడారు. ఆధ్యాత్మక కళ అనేది అందరికీ రాదని, వచ్చిన కూడ ఈ విధంగా కళ రూపకంగా సేవా చేసుకోవడం అయన భక్తికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్య, శేఖర్, గోలి సంతోష్, గంగిశెట్టి వెంకటేశం వాసవి సభ్యులు పాల్గొన్నారు.

## కరకట్ట నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### గ్రామసభలో సిపిఎం డిమాండ్



భద్రాచలం, నవంబర్ 30 ( వాయిస్ టు డే) స్థానిక సుభాష్ నగర్ కాలనీ వెనుక గోదావరి కరకట్ట నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలనీ సీపీఎం డిమాండ్ చేసింది. కరకట్ట కింద భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేసింది. భద్రాచలం ఆర్డీవో అధ్యక్షతన శనివారం జరిగిన గ్రామపంచాయతీ గ్రామ సభ లో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ కరకట్ట నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు అరా, కొర నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం మానుకోవాలని అన్నారు. గోదావరి ముంపు నుండి భద్రాచలం రక్షణకు కరకట్ట పొడిగించాలని సిపిఎం అనేక పోరాటాలు చేసిందని అన్నారు. ఫలితంగా వచ్చిన ఈ కరకట్టను నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని అన్నారు. ప్రస్తుతం నిర్మించే ఈ కరకట్ట 700 మీటర్లు పొడవు మాత్రమే ఉందని దీనికి కేవలం 38 కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. దీనితోపాటు రామాలయం నుండి సుభాష్ నగర్ కాలనీ వరకు, బ్రిడ్జి సెంటర్ నుండి ఎటపాక చివరి వరకు కరకట్టను అభివృద్ధి చేయాలని దాని ఎత్తు పెంచి, పొడిగించాలని కోరారు. అందుకు కావలసిన నిధులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేసి పనులు చేపట్టాలని స్వామి డిమాండ్ చేశారు. ఈ గ్రామసభలో సీపీఎం ఎర్రం శెట్టి వెంకట రామారావు, నకిరికంటి నాగరాజు, భూపేంద్ర శాఖ కార్యదర్శి రాధా పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన వర్కర్లకు అవగాహన సదస్సు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 30: జిల్లాలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్లకు ఈరోజు కొత్తగూడెం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి యం. వెంకటేశ్వరాచారి అధ్యక్షతన ఆనందఖని యందు అవగాహన సదస్సు నిర్వహించడమైనది ఇట్టి అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మధ్యాహ్న భోజనం వంట చేసే గ్రూప్ సభ్యులు తప్పనిసరిగా సుచి, శుభ్రత, పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు వంట చేయుటకు ముందుగానే కాళ్లు చేతులు పరిశుభ్రంగా కడగాలని తలకు టోపీ ధరించి పరిశుభ్రమైన వాతావరణం లో మాత్రమే పాఠశాల ఆవరణలో మాత్రమే భోజనం వండాలని సూచించడం జరిగినది.

పాఠశాలకు వచ్చిన బియ్యం ముందుగానే శుభ్రపరుచుకుని ఒక మంచి శుభ్రమైన డబ్బాలో పోసుకొని శుభ్రమైన నీటితో మాత్రమే వంట చేయాలని ఎటువంటి ఇబ్బందులు కలిగిన వెంటనే పై అధికారులకు తెలియజేయాలని సూచించడం జరిగినది. వంటకు ఉపయోగించే కూరగాయలు సాధారణంగా మునగాకు, కరివేపాకు, చింతాకు స్వయంగా పండించినదైతే చాలా మేలని పిల్లలకు బలాన్ని చేకూరుస్తాయని బయట షాప్ ల ద్వారా తీసుకువచ్చే కూరగాయలు శుభ్రమైన నీటితో కడగాలని అందులో పుచ్చులు పురుగులు పట్టినయ లేదా జాగ్రత్తగా చూసి వండాలని పిల్లలకేదైనా అనర్థం జరిగినట్లయితే ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఆరోగ్యం బాగోలేని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి వారికి భోజనం అందించాల్సిన అవసరం ఉంటేనే అందించాలని లేనియెడల ఉపాధ్యాయులకు విషయం తెలియపరిచి ఇంటికి పంపించేయాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎంవెంకటేశ్వర చారి,జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్ సతీష్ కుమార్,ఎఫ్ఏఓ శ్రీనివాస్ కొత్తగూడెం మండల విద్యాధికారి యం. ప్రభుదయాళ్ చుంచుపల్లి మండల విద్యాధికారి బి.బాలాజీ, లక్ష్మీదేవిపల్లి పి.కృష్ణయ్య కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలమల్లేష్ మృతి అత్యంత బాధాకరం : కల్లూరి రావులపల్లి



భద్రాచలం, నవంబర్ 30 (వాయిస్ టు డే ) సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమల్లేష్ మరణం అత్యంత బాధాకరమని సిపిఐ రాష్ట్ర, జిల్లా సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు,రావులపల్లి రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశనుండి విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసి అనేక సమస్యలకు పరిష్కారం చూపారన్నారు. యువజన సంఘం, కార్మిక సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నిబద్ధతతో పనిచేశారని చెప్పారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఉన్న ఆయన అనేక మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేసి సఫలీకృతులయ్యారని చెప్పారు. సౌమ్యునిగా, కార్యదీక్షకునిగా, పట్టుదల గల వానిలా పేరున్న యువకుడు బాల మల్లేష్ మృతి తీవ్ర మనస్థాపానికి గురిచేసిందన్నారు. ఆయన లేని లేటు ప్రజా ఉద్యమాలతో పాటు ఆయన కుటుంబానికి తీరనిదని మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు వారు చెప్పారు. సంతాపం తెలిపిన వారిలో ఎస్వీఎస్ నాయుడు, మీసాల భాస్కరావు, ఏపూరి వెంకటేశ్వరరావు, కరెడ్ల సురేష్ నాయుడు, మారెడ్డి శివాజీ, పందా సత్యానంద్, మహేష్, శ్రీనివాస్, మహేష్ తదితరులున్నారు.

## మున్నూరు కాపు సత్రంలో అన్నదానం

హుజూర్నగర్, నవంబర్30( వాయిస్ టుడే ప్రతినిధి.) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి శ్రీకృష్ణదేవరాయ మున్నూరు కాపు స త్రంలో కన్వీనర్ వెంకయ్య నాయుడు, శ్రీశైలం ,మట్టపల్లి అన్నదాన సత్రాల డైరెక్టర్ రామ్ శెట్టి విజయ మాధవి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయ, రేవతి ,శ్రీను ,కాశీ, మిర్యాలగూడ టౌన్ అధ్యక్షులు కంచి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.







## మున్నూరు కాపు మహిళా సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు

కోదాడ ,నవంబర్30 (వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో మున్నూరు కాపు మహిళా సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వనభోజన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నూనె సులోచన, డాక్టర్ నాగమణి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా,విద్యా ఉపాధి రంగాలలో ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరము జమ్మి చెట్టు వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరము అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు చంద్రకళ, చిలుకూరుమాజీ ఎంపీపీ, ఆర్గనైజింగ్ రాష్ట్ర కార్యదర్శి బండ్ల ప్రశాంతి, కుమారి, సూర్య కళ, గురు లక్ష్మి ,చింతలపాటి లలిత ,శోభ ,కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు

రామకృష్ణాపూర్ నవంబర్ 30(వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక వెంకటస్వామి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఉదయం పట్టణంలోని సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ 2వ వార్డులో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు,కేక్ కట్ చేశారు. సింగరేణి ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేసి, స్థానిక గణేష్ టెంపుల్ లో మధ్యాహ్నం అయ్యప్ప స్వాములకు దీక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, గాండ్ల సమ్మయ్య ,మహంకాళి శ్రీనివాస్ ,నీలం శ్రీనివాస్ గౌడ్, మహిళ నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లను వినియోగంలోకి తేవాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 30: కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లు గడిచిన రెండేళ్లుగా నిరుపయోగంగా ఉన్నాయని, తక్షణమే వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన షాపింగ్ కాంప్లెక్స్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ల్లో వారం, పది రోజుల్లో మహిళా సంఘాలతో ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. షాపులను సుందరంగా తీర్చిదిద్ది వాటిని మహిళలకు అప్పగించి వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ ను అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు. వివిధ రకాల టిఫిన్స్, స్నాక్స్, భోజనంతో పాటు రుచికరమైన ఆహార పదార్థాలను మహిళా సంఘాలు తయారు చేసుకొని ఇక్కడే వ్యాపారాలు జరుపేలా చూస్తామన్నారు. ఈ షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా లభించేలా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. షాపింగ్ కాంప్లెక్స్ లకు చుట్టూ సోలార్ లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎం.విద్యాచందన, మున్సిపల్ కమిషనర్ శేషాంజనేయ స్వామి, కౌన్సిలర్ రుక్మాంధర్ బండారి, అధికారులు, స్థానికులు ఉన్నారు.



## హుస్నాబాద్ ఎస్సై తోట మహేష్‌పై సిద్దిపేట సీపీకి ఫిర్యాదు

### ఫిర్యాదు అందించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ నాగరాజు

వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 30 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ %ూూ% లో %ూఱ% తోట మహేష్ కేసు విషయమై మాట్లాడానికి వెళ్ళిన వ్యక్తులపై దాడి చేసి ఇద్దరి చేతులు విరిచి కులం పేరుతో అసభ్యపదాజాలంతో ఈ నెల అనగా 25-11-2024 తారీఖున సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో రాకేష్ మరియు అతని సోదరునికి వేరే వ్యక్తులకు గొడవ జరుగుతుంది. ఈ విషయంలో రాకేష్ మరియు అతని సోదరునిపై కేసు అయిన కారణంగా వారిని స్టేషన్ లో కొడుతున్న సందర్భంలో అక్కడ మాట్లాడానికి వెళ్ళిన లకావత్ రవి కుమార్ మరియు వెంకటేష్ వారిని కొట్టొద్దు అంటూ చేపినందుకు రవి కుమార్ మరియు వెంకటేష్ పై అత్యంత క్రూరంగా దాడి చేసిన సందర్భంలో ఇద్దరి చేతులు విరిగాయి. మరియు ప్రయివేటు భాగలపై దాడి చేసి రాక్షస అనందాని పొందిన %ూఱ% తోట మహేష్ మానవ హక్కుల ఉల్లాంగనకు పాల్పడిన %ూఱ% మహేష్ ను వెంటనే సస్పెండ్ చేసి మరి యొక్క సారి ప్రజలకు ఇలాంటి చర్యలు జరగకుండా చూడగలరని మా మనవి నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ నాగరాజు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెందోట భూశంకర చారి నియోజకవర్గ అధ్యక్షులు ఎదులాపురం నవీన్ జిల్లా కన్వీనర్ వేల్పుల నాగార్జున మండల అధ్యక్షుడు వేముల వెంకటరమణ మండల్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ నన్నే అంజనేయులు కోడూరి శ్రీదేవి పట్టణ మహిళా అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం జీవితంలో ఒక భాగం మాత్రమే..!

- ఉద్యోగానికి తప్ప జీవితానికి రిటైర్మెంట్ లేదు.
- హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు.



వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 30 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో పదవి విరమణ కార్యక్రమంలో మాట్లాడుతూ జీవితంలో ఉద్యోగం ఒక భాగమే తప్ప శాశ్వతం కాదని ఉద్యోగరీత్యా వివిధ హోదాల్లో పనిచేసిన అనుభూతి ప్రజలతో కలిసి సేవ చేసిన అనుభూతిని పొందడానికి ఉద్యోగం మన జీవితంలో భాగమవుతుందని హుస్నాబాద్ డిపో మేనేజర్ మరియు ఆర్టీసీ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు థామస్ రెడ్డి అన్నారు శనివారం హుస్నాబాద్ ఆర్టీసీ డిపోలో ఎడిసిగా విధులు నిర్వహిస్తున్న మడప ప్రభాకర్ రెడ్డి (ఎంపీ రెడ్డి) పదవీ విరమణ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దంపతులు ఇద్దరినీ కార్మిక సంఘం నాయకులు థామస్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ గజమాలతో సత్కరించారు అనంతరం డిపో మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రిటైర్మెంట్ అనేది ఉద్యోగానికి తప్ప జీవితానికి లేదని ఉద్యోగం తర్వాత ప్రజాసేవ చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు వస్తే మనశ్శాంతి కలిగి ప్రజలతో మమేకమై ఉండవచ్చని అదేవిధంగా ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుందని వారన్నారు ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఆర్టీసీ సంఘ నాయకులు మరియు ఆర్టీసీ సిబ్బంది సహ ఉద్యోగులు కండక్టర్లు డ్రైవర్లు వివిధ సంఘ నాయకులు పాల్గొని ఎంపీ రెడ్డిని ఘనంగా సన్మానించారు.



## నూతనంగా జిల్లాకు వచ్చిన ఐదుగురు శిక్షణ ఎస్ఐలు

### మర్యాదపూర్వకంగాపోలీస్ కమీషనర్‌ని కలిసి మొక్కను అందజేశారు

వాయిస్ టుడేప్రతినిధి (హుస్నాబాద్ నియోజకవర్గం)నవంబర్ 30: శిక్షణ పూర్తి చేసుకొని సిద్దిపేట జిల్లా కు వచ్చిన ప్రొబిషనరీ ఎస్ ఐ లను ఉద్దేశించి పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ,ఐపీఎస్ మాట్లాడుతూ.ఎస్ఐ ఉద్యోగం సాధించి విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుని జిల్లాకు వచ్చినందుకు అభినందించారు. ప్రొబిషనరీ ఎస్ఐలకు ఒక నెల రోజుల శిక్షణ గురించి దుబ్బాక, అక్కన్నపేట,దౌల్తాబాద్, మద్దూర్,జగదేవపూర్ పోలీస్ స్టేషన్లకు కేటాయించడం జరిగిందన్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల తో మర్యాదగా మాట్లాడాలని,నీతి నిజాయితీగా విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరుప్రతిష్టలు తీసుకుని రావాలని సూచించారు.క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు.విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించ వద్దన్నారు.అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రొబిషనరీ ఎస్ఐల వివరాలు 1.కే మానస, 2.పి.రేణుక, 3.వీ.నవీన్, 4.బి.సౌజన్య, 5.ఏ.సమత

## గుండె ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో ఓ నెగిటివ్ రక్తం అందజేత...

### రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న రక్తదాత పర్ష తృషాల్....



కామరెడ్డి వాస్ టుడే నవంబర్ 30: హైదరాబాదులోని ప్రైవేట్ వైద్యశాలలో 19 సంవత్సరాల బాలుడు లంక దైవిక్ కు గుండెత వ్యాధితో బాధపడుతున్నడంతో ఆపరేషన్ నిమిత్తమై ఓ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన పర్ష వెంకటరమణ ప్రభుత్వ ఉపాధ్యాయులు యొక్క చిన్న కుమారుడు పర్ష తృషాల్ ఓ నెగిటివ్ రక్తాన్ని సకాలంలో అందజేసి ఉండ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి కావడానికి సహకరించడం జరిగిందని అన్నారు. కుటుంబంలోని తండ్రి తో పాటు ఇద్దరు కుమారులు అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావలసిన రక్తాన్ని అందజేస్తూ ఆదర్శంగా నిలవడం అభినందనీయమని వీరిని స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి ముందుకు రావాలని సకాలంలో రక్తాన్ని అందజేసిన రక్తదాతకు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు. దేశవ్యాప్తంగా లక్షలాదిమందికి ప్రతినిత్యం రక్తం అవసరం ఉంటుందని ఆ రక్తాన్ని సకాలంలో అందజేయకపోతే వారి ప్రాణాలే పోయే పరిస్థితులు ఏర్పడతాయని రక్తదానానికి ముందుకు రావాలని రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడాలని అన్నారు.